RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 241 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 04, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## భారత్ ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలదు

### అరుణాచల్ పర్యటనలో రాజ్‌నాథ్ స్పష్టీకరణ



**ఇటానగర్,జనవరి3(ప్రజామంటలు):** ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు భారత సాయుధ బలగాలు ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాయని రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిర్మించిన 27 ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో పాటు

మిగతా... 2లో

## వాక్ స్వాతంత్య్రం అందరికీ సమానమే..




- అందులో ఎలాంటి విక్షకు తావు లేదు
- రాజకీయనేతలకు అదనపు ఆంక్షలు కూడా అసాధ్యం
- పదవుల్లో ఉన్న వారు స్వీయ నియంత్రణ పాటించాలి
- సుప్రీం ధర్మాసనం విస్పష్ట తీర్పు వెల్లడి

**న్యూఢిల్లీ,జనవరి3(ప్రజామంటలు):**వాక్ స్వాతంత్య్రం హక్కు భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన మేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పార్లమెంటు సభ్యులు, మంత్రులు, శాసన సభ సభ్యులకు కూడా సామాన్య ప్రజానీకంతో సమానంగా ఈ హక్కు ఉంటుందని తీర్పు చెప్పింది. ప్రజా ప్రతినిధుల వాక్ స్వాతంత్య్రం హక్కుపై అదనపు ఆంక్షలను విధించడం సాధ్యం కాదని వివరించింది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల వంటి ప్రజాప్రతినిధుల భావ ప్రకటన స్వేచ్ఛపై పరిమితులు విధించాలంటూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) సెక్షన్ లో ఉన్న నిబంధనలు మినహా ప్రజాప్రతినిధుల భావ ప్రకటన స్వేచ్ఛపై అదనపు పరిమితులను విధించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈమేరకు తీర్పు ఇచ్చింది. మంత్రులు చేసే వ్యాఖ్యలను నేరుగా ప్రభుత్వంతో ముడిపెట్టి చూడొద్దని.. ఎవరైనా మంత్రి ఏవైనా వివాదాస్పద

మిగతా... 2లో



## బీఆర్ఎస్‌కు జాతీయ అధ్యక్షుడు ఎవరు..?

- తెలంగాణను అన్ని రంగాల్లో నాశనం చేసిన కెసిఆర్
- ఇప్పుడు దేశాన్ని ఎలా ఉద్దరిస్తారో చెప్పాలి
- నిరంతర విద్యుత, ప్రాజెక్టులు వస్తే బోర్ల సంఖ్య ఎలా పెరిగింది
- ఆదాయం పెరుగుతూ వస్తున్నా ఎక్కడికి పోతోంది
- ఎపిని, వారి సంస్కృతిని విమర్శించిన సంగతి కెసిఆర్ మరిచారా
- మీడియా సమావేశంలో మండిపడ్డ బండి సంజయ్

**హైదరాబాద్,జనవరి3(ప్రజామంటలు):** తెలంగాణలో ఎక్కడా 24 గంటల కరెంట్ రావడం లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్‌కు జాతీయ అధ్యక్షుడు ఎవరని ఆయన ప్రశ్నించారు. తెలంగాణను అన్ని రంగాల్లో నాశనం చేసిన కేసీఆర్ దేశాన్ని ఏ విధంగా ఉద్ధరిస్తారని ఆయన ప్రశ్నించారు. మంగలవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ..నిరంతర విద్యుత్ ఇస్తున్నా, రాష్ట్రంలో నీటి సరఫరా పెరిగితే రాష్ట్రంలో 18 లక్షలు ఉన్న బోర్లు 20 లక్షలకు పైగా ఎందుకు పెరిగాయన్నారు. నిరుద్యోగంలో దేశంలోనే తెలంగాణ 5వ స్థానం, దక్షిణాదిలో మొదటి స్థానంలో ఉందన్నారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం 4వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. మద్యం ద్వారా 44 వేల కోట్ల ఆదాయం వస్తుందన్నారు. పథకాలు పోనూ 17 వేల

మిగతా... 2లో



## తిరిగి ప్రారంభం అయిన రాహుల్ జోడోయాత్ర

- ఢిల్లీ హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభం
- యాత్రలో రాహుల్‌తో కలసి నడిచిన
- రా మాజీ చీఫ్ అమర్‌జిత్ సింగ్ దులత్
- యూపిలో ప్రవేశించగానే స్వాగతించిన ప్రియాంక

2లో

### 31 నుంచి పార్లమెంట్

## బడ్జెట్ సమావేశాలు



- కసరత్తు చేస్తున్న కేంద్రం

**న్యూఢిల్లీ,జనవరి3(ప్రజామంటలు):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ సారి కూడా సమావేశాలు రెండు విడుతల్లో జరుగుతాయని పేర్కొన్నాయి. సమావేశాలు జనవరి 31న ప్రారంభమై, ఏప్రిల్6న ముగియనున్నాయి. దీనిపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. గతంలో మాదిఇగానే ఫిబ్రవరి ఒకటిన కేంద్ర బడ్జెట్ 2023-24ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించనున్నారు. అంతకు

మిగతా... 2లో



## సెల్‌ఫోన్ వాడే పరిస్థితి లేకుండా పోయింది



- ఫోన్లు హ్యాక్ అవుతున్నాయన్న ప్రవీణ్ కుమార్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్

**హైదరాబాద్,జనవరి3(ప్రజామంటలు):**రాష్ట్రంలో ప్రతిపక్ష నేతల సెల్ ఫోన్లను సర్కారు హ్యాక్

మిగతా... 2లో

## హైదరాబాద్ మెట్రోకు సమ్మె సెగ

### చర్చలు జరుపుతున్న ఏజెన్సీ సంస్థ
### జీతాలు పెంచాలంటూ విధులు బహిష్కరణ

**హైదరాబాద్,జనవరి 3 (ప్రజామంటలు):** హైదరాబాద్ మెట్రోకు కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె సెగ తగిలింది. ఐదేళ్లుగా జీతాలు పెంచడం లేదంటూ మెట్రో రైలు టికెట్ కౌంటర్లలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. వెంటనే జీతాలుపెంచాలని డిమాండ్ చేశారు. మెట్రో స్టేషన్ల వద్ద టికెటింగ్ ఉద్యోగులు ధర్నాలకు దిగి.. తమ నిరసన తెలిపారు. ఇటు అమీర్‌పేటలోని మైత్రివనం వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు ధర్నా చేపట్టారు. గత ఐదేళ్లుగా ప్రతి నెల 11 వేల రూపాయల జీతం మాత్రమే ఇస్తున్నారని.. వేతనాలు పెంచమంటే పట్టించుకోవడం లేదని సమ్మె చేపట్టిన కాంట్రాక్టు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరోనా ప్రభావంతో ఐదేళ్లలో అన్ని ధరలు పెరిగినా తమకు

మిగతా... 2లో



## సామాజిక ఉద్యమదీప్తి సావిత్రీబాయి పూలే

- జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం కెసిఆర్

**హైదరాబాద్,జనవరి3(ప్రజామంటలు):**దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా భారతజాతికి ఆ మహనీయురాలు అందించిన సామాజిక సమానత్వ జ్ఞానాన్ని, చారిత్రక కృషిని సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. మహిళల సమాన హక్కుల సాధన కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువ లేనిది అని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి సావిత్రిబాయి అందించిన స్ఫూర్తి నేటి తరం కొనసాగించాలన్నారు. దేశ ప్రగతి, సామాజిక అభివృద్ధికి సావిత్రిబాయి ఆలోచనలు ఆచరణయోగ్యమైనవి అని తెలిపారు. నవ సమాజ నిర్మాణానికి పూలే చేసిన సేవలు చిరస్మరణీయం అని సీఎం కేసీఆర్ కొనియాడారు.కుల, లింగ వివక్షలతో కూడిన విలువలు, మూఢ విశ్వాసాలతో కునారిల్లుతున్న నాటి సమాజాన్ని, సమ సమాజం దిశగా నడిపించేందుకు సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని ధారపోసిందని సీఎం అన్నారు. ఈ క్రమంలో భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహం మహోన్నతమైనదని, నేటి తరానికి స్ఫూర్తి దాయకమని సీఎం పేర్కొన్నారు.

మిగతా... 2లో



## రెండో దఫా కంటివెలుగును విజయవంతం చేద్దాం

- ప్రజలందరికీ కంటి పరీక్షలు, అవసరమైతే ఉచిత అద్దాలు
- ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల్లో కంటి పరీక్షలు
- కంటివెలుగు సన్నద్ధత సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జనవరి 3 (ప్రజామంటలు):** ఈ నెల 18 నుంచి ప్రారంభిస్తున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి హరీశ్ రావు అధికారులకు పిలుపునిచ్చారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

మిగతా... 2లో

## సెకండ్ బూస్టర్ డోస్ అవసరం లేదు





- కేంద్ర వైద్యారోగ్యశాఖ వర్గాల వెల్లడి

**న్యూఢిల్లీ,జనవరి3(ప్రజామంటలు):** ప్రపంచ వ్యాప్తంగా మరోసారి కరోనా కలవరం మొదలైంది. ముఖ్యంగా చైనాతోపాటు ప్రపంచంలోని పలు దేశాల్లో మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది. దీంతో భారత్‌లోనూ కరోనా నాలుగో వేవ్ భయం ప్రజలను వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం అప్ర మత్తమైంది. కేసులు పెరిగితే

మిగతా... 2లో

## ప్రజానాడి




## బీజేపీ మరోసారి దేశంలో అధికారంలోకి వస్తే...

## రాజ్యాంగం నుంచి సెక్యులరిజం, సోషలిజం పదాలు మాయం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



**సిరిసిల్ల జనవరి 03 (ప్రజా మంటలు):** దేశాన్ని మతోన్మాద దేశంగా మారుస్తున్న బీజేపీ మరోసారి దేశంలో అధికారంలోకి వస్తే... రాజ్యాంగంలోని పీఠిక నుంచి సెక్యులరిజం, సోషలిజం పదాలు మాయం అవుతాయి అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.

కమ్యూనిజం అనేది నిరంతరం మానవజాతి సమస్యలపై స్పందించే గొప్ప విధానమని, అనేకమంది మేధావులు పదును పెట్టి మానవజాతిని దోపిడీ నుంచి విముక్తి చేసే గొప్ప సిద్ధాంతమే మార్క్సిజం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.

మంగళవారం సిరిసిల్ల పట్టణంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు కరీంనగర్ జిల్లా మొదటి పార్లమెంట్ సభ్యులు బద్దం ఎల్లారెడ్డి 44వ వర్ధంతి సభలో భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి వినోద్ కుమార్ మాట్లాడారు. వామపక్ష నాయకులు బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య వంటి అనేక మంది పోరాటాల వల్లనే దేశంలో, రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమ పథకాల కు కారణం కమ్యూనిస్టుల పోరాటాలేనని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించలేక పోతే.. ప్రజలు ఎక్కడ తిరగబడతారో అన్న అభద్రత ఆయా ప్రభుత్వాలలో కలగడం వల్లనే సంక్షేమ పథకాలు అమలుకు కారణమని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

ఎవరికైనా అధికారం ముఖ్యం

మిగతా... 2లో



# తిరిగి ప్రారంభం అయిన రాహుల్ జోడోయాత్ర

- ఢిల్లీ హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభం
- యాత్రలో రాహుల్‌తో కలసి నడిచిన
- రా మాజీ చీఫ్ అమర్‌జిత్ సింగ్ దులత్
- యూపిలో ప్రవేశించగానే స్వాగతించిన ప్రియాంక

**న్యూఢిల్లీ,జనవరి3(ప్రజామంటలు):** భారత్ జోడో యాత్రను తిరిగి ప్రారంభించిన రాహుల్.. భారీ జనసందోహం మధ్య ఢిల్లీలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఢిల్లీలో యాత్ర తిరిగి ప్రారంభమైన ఈ సందర్భంగా.. ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ స్పెషల్ డైరెక్టర్, రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) మాజీ సెక్రటరీ అమర్‌జిత్ సింగ్ దులత్ రాహుల్ గాంధీతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. రా నుంచి పదవీ విరమణ తర్వాత ఏఎస్ దులత్ జనవరి 2000 నుంచి మే 2004 వరకు ప్రధాన మంత్రి కార్యాలయంలో జమ్మూకాశ్మీర్ విషయంలో సలహాదారుగా కూడా పనిచేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర మంగళవారం నుంచి పునఃప్రారంభం అయ్యింది. శీతాకాలం 9 రోజుల విరామం అనంతరం మళ్లీ ప్రారంభం కావడం విశేషం. ఇప్పటి వరకు యాత్ర 110 రోజులు, 3000 కి.మీ సాగింది. సెప్టెంబర్ 7న కన్యాకుమారి వద్ద ప్రారంభమైన యాత్ర.. తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల మీదుగా సాగి ఢిల్లీ వరకు చేరుకుంది. ఈ రోజు ఉదయం ఢిల్లీ లోని ఎర్రకోట సమీపంలోని హనుమాన్ దేవాలయం నుంచి యాత్ర ప్రారంభం అయ్యింది.

ప్రముఖ వ్యాపారవేత్తలు గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీలు దేశంలోని అగ్రనాయకులను కొనుగోలు చేయగలిగారు కాని తన సోదరుడిని ఎవరూ కొనలేరని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. తన సోదరుడు సత్యాన్ని నిలబెట్టాడని.. రాహుల్ గాంధీని చూసి ఆమె గర్వపడుతున్నట్లు చెప్పారు. అనంతరం ఢిల్లీ నుంచి ఉత్తర్ ప్రదేశ్‌లోకి ప్రవేశించిన భారత్ జోడో యాత్రకు ప్రియాంక గాంధీ స్వాగతం పలికారు. ఈ ప్రాంతం ఒకప్పుడు భారీ రైతు నిరసనలకు వేదికైందని ప్రియాంక గాంధీ అన్నారు. యూపీలో భారత్ జోడో యాత్రను స్వాగతిస్తున్నందుకు తాను సంతోషంగా ఉన్నానని చెప్పారు. 3,000 కిలోమీటర్ల పాదయాత్ర తర్వాత కవాతు ఇక్కడకు చేరుకుందన్నారు. తన సోదరుడిని జోడో యాత్రకు వ్యతిరేకంగా ఎన్నో శక్తులను ప్రయోగించారని అయినా అతడు వెనకడుగు వేయలేదని ప్రియాంక చెప్పారు. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్‌ల మీదుగా జమ్ముకశ్మీర్ చేరుకుంటుందని తెలిపారు. జనవరి 30న జాతీయ జెండా ఆవిష్కరణతో యాత్ర ముగియనుంది. చివరి రోజు యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే సభలో రాహుల్ ప్రసంగిస్తారు. ఈ యాత్ర కాంగ్రెస్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచి పోతుందన్నారు. జోడో యాత్రలో తాము కూడా పాల్గొంటామని జేడీయూ ప్రకటించింది. నితీశ్ మాత్రం యాత్రకు దూరంగా ఉంటారని తెలిపారు. బుధవారం షామ్లీ మీదుగా వెళ్లి జనవరి 5 సాయంత్రం పానిపట్‌లోని సనౌలీ మీదుగా హర్యానాలోకి ఈ యాత్ర ప్రవేశించనుంది. వర్షాకాలంలో కూడా రాహుల్ వానలో తడుస్తూ పాదయాత్ర చెపట్టారు.



# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి..

ముందురోజు అంటే జనవరి 31న ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ుాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో తొలిరోజు ఉభయ సభలు ప్రారంభమవుతాయని అధికార వర్గాలు తెలిపాయి. ద్రౌపది ముర్ముకు రాష్ట్రపతి ఇవి తొలి సమావేశాలు కావడం విశేషం. తొలి విడతలో సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 10 వరకు, రెండో విడతలో మార్చి 6న ప్రారంభమై ఏప్రిల్ 6తో ముగియనున్నట్లు తెలుస్తున్నది. బడ్జెట్ సమావేశాల తొలి విడతలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ చేసే తీర్మానంపై చర్చించనున్నారు. ఆ తర్వాత కేంద్రబడ్జెట్‌పై జరిగే చర్చలకు ఆర్థిక మంత్రి సమాధానం సమాధానం ఇవ్వనున్నారు. రెండో విడుత సమావేశాల్లో వివిధ మంత్రిత్వ శాఖలకు నిధుల కేటాయింపులపై చర్చించడం, బడ్జెట్‌కు ఆమోదం తదితర అంశాలపై చర్చించనున్నారు. ఇకపోతే ఇప్పటికే వివిధ శాకలు బడ్జెట్ కసరత్తును మొదలు పెట్టాయి. చేనేతను ఆదుకోవాలని, బడ్జెట్ కేటాయింపులు చేయాలని మంత్రికెటిఆర్ ఇప్పటికే కేంద్రాన్ని కోరారు. చేనేతపై జిఎస్టీ ఎత్తేయాలన్నారు.

# షరతులతో కూడిన ప్రమోషన్లు సరికాదు: కృష్ణయ్య

**హైదరాబాద్,జనవరి3:** విద్యుత్ సంస్థలో షరతులతో కూడిన ప్రమోషన్లను వెంటనే నిలిపివేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. హైకోర్టు



ఉత్తర్వులకు అనుగుణంగా బీసీ, ఓసీ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని క్యాడర్ ల ప్రమోషన్ లను సమీక్షించాలని తెలిపారు. ఉద్యోగుల సినియార్టీని మెరిట్ ప్రాతిపదికన విద్యుత్ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 5న యాదగిరిగుట్టలో విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఈ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు.

# సెకండ్ బూస్టర్ డోస్ అవసరం లేదు

మొదటి పేజీ తరువాయి..

తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తూ.. దేశంలో కొవిడ్ వ్యాప్తిని పరిశీలిస్తోంది. కొవిడ్ టెస్టులు, క్వారంటైన్ సదుపాయాలు, వ్యాక్సిన్ మొదలుకొని ఆసుపత్రుల్లో చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేస్తోంది. ఇదే సందర్భంలో దేశంలో రెండో బూస్టర్ డోస్‌పై చర్చ నడుస్తోంది. దీనిపై తాజాగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. కరోనా ముప్పు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి రెండో బూస్టర్ డోస్ అవసరం లేదని అభిప్రాయపడ్డాయి. కరోనా నిరోధానికి బూస్టర్ డ్రైవ్‌ను పూర్తి చేయడం ప్రభుత్వ మొదటి లక్ష్యం అని పేర్కొన్నాయి. 'ప్రస్తుతం దేశంలో రెండో బూస్టర్ డోస్ అవసరం లేదు. ముందుగా బూస్టర్ డ్రైవ్‌ను పూర్తి చేయాలి' అని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కాగా, ఇప్పటి వరకు మన దేశంలో 220.11(2,20,11,23,642) కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇప్పటికే వెల్లడించారు.

# బీఆర్ఎస్‌కు జాతీయ అధ్యక్షుడు ఎవరు..?

మొదటి పేజీ తరువాయి..

కోట్లు మిగులుతున్నాయని ఆరోపించారు. ఆ డబ్బంతా ఎక్కడికి పోతుందో అర్థంకావడం లేదన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి లేదని బండి సంజయ్ చెప్పారు. ఎన్నికల కోసమే ఉద్యోగాల నోటిఫికేషన్ వెలువడిందన్నారు. నిరుద్యోగుల నోరు మూయించేందుకు కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్‌కు జాతీయాధ్యక్షుడే లేడని.. అటువంటిది ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఎలా ప్రకటిస్తారని సంజయ్ ప్రశ్నించారు. ఏపీకి క్యాబ్‌లను పంపించి.. బీఆర్ఎస్‌లో చేరేందుకు నేతలను పిలిపించుకున్నారని ఆరోపించారు. గతంలో ఏపీ ప్రజలను అవమానించిన కేసీఆర్ ఇప్పుడు ఏపీ అభివృద్ధికి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏపీ వ్యాపారులు ఇక్కడ ప్రశాంతంగా వ్యాపారం చేసుకునే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ మళ్లీ సెంటిమెంట్ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఏపీ ప్రజలను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేసిందన్నారు. కేసీఆర్ అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు. 24 గంటల కరెంట్ రాష్ట్రంలో ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలన్నారు. డిస్కంలు 60వేల కోట్ల నష్టాల్లో ఉన్నాయని చెప్పారు. పొలం దగ్గర ఫ్రీ కరెంట్ ఇస్తూ..ఇంటి దగ్గర ఛార్జీ మోత మోగిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అంత చీటింగ్ తెలివి ఎవరికి లేదని బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ తీరుతో కృష్ణ జలాల్లో వాటా కోల్పోయామన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పులకుప్పగా మార్చిండన్నారు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ 4వ స్థానంలో ఉందని బండి సంజయ్ తెలిపారు. పాఠశాల విద్యలో చివరి స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు 17శాతం పెరిగినట్లు తెలిపారు. నోటిఫికేషన్ల పేరు చెప్పి కోచింగ్ సెంటర్లకు దోచిపెడుతు న్నాడని ఆరోపించారు. భారత్‌లో భారత్ బజార్ ఉంటదా అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏపీ నేతలు బీఆర్ఎస్ చేరిక సందర్భంగా కేసీఆర్ వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. భారత్‌లో చైనా బజార్లు తప్ప భారత్ బజార్లు ఎలా ఉంటాయని అన్నారు. అలా అయితే తెలంగాణలో తెలంగాణ బజార్ ఉందా అని అడిగారు. మైసూర్ పాక్ అంటే మైసూర్‌లో తయారు చేస్తారా.. ఇరానీ చాయ్ ఇరాన్‌లో తయాచేస్తారా అన్నారు. కరోనా సమయంలో మిగితా దేశాలకు వ్యాక్సిన్ అందించిన ఘనత భారత్‌ది అని సంజయ్ చెప్పారు. ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామన్నారు. ఇవన్నీ కేసీఆర్ జిమ్మిక్కులని విమర్శించారు. కేసీఆర్ పెద్ద ఫిట్టింగ్ మాస్టర్ అని.. కేసీఆర్ అంత చీటింగ్ తెలివి ఎవరికి ఉండదన్నారు. టీఆర్ఎస్ పేరు మార్పుతో తెలంగాణతో ఉన్న బంధం తెగిపోయిందన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గతంలో ఏపీ ప్రజలను అవమానించిన కేసీఆర్ ఇప్పుడు ఏపీ అభివృద్ధికి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని బండి సంజయ్ అన్నారు. అప్పట్లో ఏపీ వాళ్లు తయారు చేసిన బిర్యానిని పెండ బిర్యాని అన్నారన్నారు. వారి ఉలవచారును తెలంగాణలోని ఎడ్లు, బర్లు తింటాయన్నారని చెప్పారు. కేసీఆర్ మళ్లీ సెంటిమెంట్ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మీడియా సమావేశంలో రాణిరుద్రమ తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ వాడే పరిస్థితి లేకుండా పోయింది

మొదటి పేజీ తరువాయి..

చేయిస్తోందంటూ ఇటీవల ఆరోపణలు చేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. తాజాగా దీనికి సంబంధించి మరో ట్వీట్ చేశారు. తెలంగాణకు చెందిన మరో ప్రముఖ పోల్ స్ట్రాటజిస్ట్ వాడే ఆపిల్ ఐఫోన్ ను హ్యాక్ చేస్తామంటూ రెండుసార్లు బెదిరింపు నోటిఫికేషన్ వచ్చాయన్నారు, ఈ విషయాన్ని తనతో అతను పంచుకున్నట్లుగా ప్రవీణ్ కుమార్ ట్వీట్ లో పేర్కొన్నారు. చట్టాన్ని గౌరవించే పౌరుల ఫోన్‌లను హ్యాక్ చేయడం క్షమించరాని నేరమన్నారు. స్టేట్ హ్యాకర్లను శిక్షించండి అనే హ్యాష్ ట్యాగ్ తో ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష నేతల సెల్ ఫోన్లను సర్కారు హ్యాక్ చేస్తుందని ఇటీవల ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కామెంట్స్ చేశారు. రాష్ట్రంలో సామాన్యుల నుంచి లీడర్ల దాకా ఎవరి ఫోన్లకూ సేఫ్టీ లేదన్నారు.

ముఖ్యంగా అపోజిషన్ లీడర్లు ధైర్యంగా సెల్‌ఫోన్ వాడే పరిస్థితి లేదన్నారు. తన ఫోన్ కూడా హ్యాక్ అయిందని, స్వయంగా ఆపిల్ నుంచి మెయిల్ వచ్చిందని, దీనిపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఇది పిరికిపంద చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు.

# వాక్ స్వాతంత్ర్యం అందరికీ సమానమే..

మొదటి పేజీ తరువాయి..

వ్యాఖ్యలు చేస్తే వాటికి ఆయనే వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి జస్టిస్ బి.వి.నాగరత్న ప్రత్యేకమైన తీర్పు కాపీని రాశారు. 'ఎవరైనా ప్రజాప్రతినిధి ప్రభుత్వ వ్యవహారాల గురించి మాట్లాడితే.. అది ప్రభుత్వపరమైన అంశంగానే పరిగణించ బడుతుంది. ఒకవేళ ఆయన ప్రభుత్వ వ్యవహారాలతో సంబంధం లేని టాపిక్ పై వ్యాఖ్యలు చేస్తే.. దాన్ని ఆయన వ్యక్తిగత అంశంగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రజా ప్రతినిధులు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయకుండా కట్టడి చేయాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపైనే ఉంది. దేశంలోని పౌరులను కించపర్చే వ్యాఖ్యలు చేయకుండా ప్రజాప్రతినిధులను నియంత్రించేందుకు పార్లమెంటు ఒక చట్టాన్ని చేస్తే బాగుంటుందని తీర్పు కాపీలో జస్టిస్ బి.వి.నాగరత్న వ్యాఖ్యానించారు.

2016 జులైలో ఉత్తరప్రదేశ్ లోని బులంద్ షెహర్ జిల్లాలో ఓ సామూహిక అత్యాచారం కేసు నమోదైంది. అయితే దీనిపై అప్పట్లో రాష్ట్ర మంత్రిగా ఉన్న సమాజ్ వాదీ పార్టీ నేత ఆజంఖాన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనను రాజకీయ కుట్రగా అభివర్ణించారు. తన భార్య, కుమార్తెపై జరిగిన ఈ దారుణ ఘటనకు సంబంధించిన కేసును ఢిల్లీకి బదిలీ చేయాలంటూ బాధిత కుటుంబానికి చెందిన వ్యక్తి అప్పట్లోనే సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే ఈ ఘటనను ఆజంఖాన్ రాజకీయ కుట్రగా అభివర్ణించడాన్ని ఆ వ్యక్తి తన పిటిషన్ లో తప్పుపట్టాడు. దీనికిగానూ ఆజంఖాన్ పై కేసు నమోదు చేయాలని సుప్రీంకోర్టును కోరాడు. అప్పట్లో ఈ కేసును సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం విచారించింది. 2017 అక్టోబరులో ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించిన తీర్పును సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం వెలువరించింది. ప్రభుత్వ పదవులను నిర్వహించేవారు సొంతంగా తమపై ఆంక్షలు విధించు కోవాలని రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది లిఖితపూర్వకంగా లేనటువంటి నిబంధన అని పేర్కొంది. చులకనతో కూడిన వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తవహించాలని తెలిపింది. ఇది రాజకీయ, సామాజిక జీవనంలో ఉండాలని పేర్కొంది. జస్టిస్ బీవీ నాగరత్న ఇచ్చిన తీర్పులో, భావ ప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం ప్రజలకు చాలా అవసరమని, ప్రజలకు పరిపాలన గురించి సమాచారం బాగా తెలియాలని, పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, దీని కోసం ఈ హక్కులు అవసరమని తెలిపారు.

అయితే ఇది విద్వేష ప్రసంగంగా మారకూడదన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి స్వయంగా విధించుకునే ప్రవర్తనా నియమావళి ఉండాలని చెప్పారు. ఓ మంత్రి అభిప్రాయాలు ప్రభుత్వ వైఖరిని, అభిప్రాయాలను ప్రతిబింబిస్తే, ప్రభుత్వంపై సమష్టి, ప్రత్యామ్నాయ బాధ్యతను మోపవచ్చునన్నారు. వాక్ స్వాతంత్ర్యం హక్కుపై అదనపు ఆంక్షలను తీసుకురావలసిన బాధ్యత పార్లమెంటుదేనని చెప్పారు. రాజకీయ పార్టీలు తమ సభ్యులు ప్రసంగించడానికి తగిన నియమావళిని రూపొందించడంపై ఆయా పార్టీలే పరిశీలించాలని అన్నారు. జస్టిస్ వీ రామసుబ్రహ్మణ్యం ఇచ్చిన తీర్పులో, వాక్ స్వాతంత్ర్యం, జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కులకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిరక్షణ ప్రైవేటు వ్యక్తులకు, ప్రభుత్వేతర శక్తులకు కూడా వర్తిస్తుందని చెప్పారు. ప్రజల ప్రాథమిక హక్కులను ప్రైవేటు వ్యక్తులు ఉల్లంఘించినప్పటికీ, రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. వాక్ స్వాతంత్ర్యంపై రాజ్యాంగంలో పేర్కొన్న ఆంక్షలు మినహా, అదనంగా ఇతర ఆంక్షలను విధించలేమన్నారు.

# సామాజిక ఉద్యమదీప్తి సావిత్రీబాయి పూలే

మొదటి పేజీ తరువాయి..

బడుగు బలహీన వర్గాలు, మహిళల సమాన హక్కుల సాధన కోసం తాను ఎంచుకున్న మార్గంలో ఎన్నో ఛీత్కరింపులు అవమానాలు ఎదురైనా, మొక్కవోని దీక్షతో ప్రతిఘటిస్తూ సావిత్రిబాయి ముందుకు సాగారని, విద్వేషాలకు వ్యతిరేకంగా తన ఆశయాల సాధన కోసం దృఢ చిత్తంతో మహా సంకల్పంతో సావిత్రిబాయి పోరాడారని సీఎం కీర్తించారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని, మహిళల సమాన హక్కుల కోసం కృషి చేస్తున్నదని సీఎం తెలిపారు. ఈ దిశగా అనేక కార్యక్రమాలను సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, మహిళా సాధికారతను సాధించడంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం తెలిపారు.

# భారత్ ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలదు

(మొదటి పేజీ తరువాయి)


సియోమ్ వంతెనను ప్రారంభించిన కార్యక్రమంలో రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ క్రమంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న రాజ్ నాథ్ సింగ్... సున్నిత సరిహద్దు ప్రాంతాలలో భారత సాయుధ దళాల కదలికలు సులభతరం చేయడానికి 724 కోట్ల వ్యయంతో 28 ప్రాజెక్టులు నిర్మించినట్లు స్పష్టం చేశారు. దేశాల ప్రాధాన్యతలు, ఆసక్తులు ఎప్పటికప్పుడు మారుతాయని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఏ దేశమైనా తనను తాను శక్తివంతంగా ఉంచుకోవడం అవసరమని చెప్పారు. దేశ భూభాగాన్ని పరిరక్షించేందుకు సరిహద్దు వెంబడి సవాళ్లను తిప్పికొట్టే శక్తి భారత్‌కు ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత్ ఎప్పుడూ యుద్ధాన్ని ప్రోత్సహించదని, పొరుగు దేశాలతో ఎల్లప్పుడూ సత్సంబంధాలను కొనసాగించాలని కోరుకుంటుందని చెప్పారు. ఇది యుద్ధ యుగం కాదని ప్రధాని మోడీ చెప్పిన సందర్భాన్ని గుర్తు చేస్తూ.. యుద్ధం మీద తమకు నమ్మకం లేదని తెలిపారు. ఒకవేళ అలాంటి ప్రయోగం ఎవరైనా చేస్తే ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు.

## రెండో దఫా కంటివెలుగును

# విజయవంతం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

సహా ప్రజాప్రతినిధులందరూ ఇందులో భాగస్వాములు కావాలని ఆయన స్పష్టం చేశారు. కంటి వెలుగు సన్నద్ధతపై హరీశ్ అధ్యక్షతన మంత్రుల ఉన్నత స్థాయి



సమీక్ష సమావేశం గురువారం జరిగింది. మంత్రులు జగదీశ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, సీఎస్ సోమేష్ కుమార్, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. "ప్రపంచంలోనే నిర్దేశిత కాలంలో పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించిన ఘనతను రాష్ట్ర ప్రభుత్వం మొదటి దఫా కంటి వెలుగు కార్యక్రమంలో సాధించింది. అదే స్ఫూర్తితో రెండో దఫా కంటి వెలుగు ప్రారంభిస్తున్నాం. గ్రామ పంచాయితీ, మునిసిపల్ వార్డు కేంద్రంగా క్యాంపుల నిర్వహణ ఉంటుంది. రాష్ట్రంలో అవసరం ఉన్న అందరికీ కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహించి, పరీక్షలతో పాటు ఉచితంగా, మందులు, కళ్లద్దాలు అందిస్తాం. రెండో విడతను వంద రోజుల్లో పూర్తి చేయాలి. ఇందుకోసం బృందాలను మరింతగా పెంచాం. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపుల నిర్వహణ ఉంటుంది. కార్యక్రమం ప్రారంభానికి ముందుగానే అవసరమైన అద్దాలను ఆయా జిల్లాలోకి పంపిణీ చేయడం పూర్తి చేస్తాం. ఈ 12లోగా అన్ని జిల్లాల్లో మంత్రుల నేతృత్వంలో కంటి వెలుగు సమావేశాలను ఏర్పాటు చేయాలి. అన్ని మునిసిపాలిటీలు, మండల పరిషత్‌లలోనూ పూర్తి చేసి షెడ్యూల్ పంపిణీ చేపట్టాలి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలి. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పూర్తి చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు అయ్యేలా అందరం కృషి చేద్దాం" అని హరీశ్ పిలుపునిచ్చారు. అనంతరం కంటివెలుగు బుక్‌లెట్‌ను సహచర మంత్రులతో కలసి ఆవిష్కరించారు.

# బీజేపీ మరోసారి దేశంలో అధికారంలోకి వస్తే...

## రాజ్యాంగం నుంచి సెక్యులరిజం, సోషలిజం పదాలు మాయం

(మొదటి పేజీ తరువాయి)

కాదని, వ్యవస్థ ధ్వంసం కావొద్దు అని వినోద్ కుమార్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రస్తుతం దేశంలో కుహనా దేశభక్తులు ప్రమాదకరంగా మారారు అని అలాంటి శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలనికోరారు. అందులో ముఖ్యంగా బిజెపి అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారాయని వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. భిన్న మతాలు భిన్న సంస్కృతులు ఉన్న భారతదేశంలో కులాలు, మతాల పేరిట దేశభక్తి పేరిట విభజించు పాలించు పద్ధతిలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని, దేశంలోని లక్షలాది కోట్ల విలువైన సంపదను కేంద్ర ప్రభుత్వం సర్వనాశనం చేస్తుందని దేశంలోని ప్రజలకు అన్యాయానికి గురి చేస్తోందని వినోద్ కుమార్ అన్నారు. దేశ సంపదను అప్పనంగా అంబానీ, ఆదానీలకు కేంద్ర ప్రభుత్వం అప్పగిస్తుందని, ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రానున్న రోజుల్లో నయాభారత్ నిర్మాణం కోసం అడుగులు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ప్రజా గాయకురాలు విమలక్క, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రోకు సమ్మె సెగ

మొదటి పేజీ తరువాయి..

జీతాలు మాత్రం పెరగకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కనీస వేతనం రూ.15 వేల నుండి రూ.18 వేల వరకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. గత ఐదేళ్లుగా కాంట్రాక్ట్ ఏజెన్సీ సంస్థ కియోలిస్ హైదరాబాద్ మెట్రో రైలు సర్వీసులు, స్టేషన్స్ బాధ్యతలు చూస్తోంది. ఈ బాధ్యతలను ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ.. సబ్ కాంట్రాక్టు ద్వారా కియోలిస్ సంస్థకు అప్పగించింది. ఈ సంస్థే ఉద్యోగ నియమాకాలు చేపట్టింది. అయితే.. జీతాల విషయంలో మాత్రం కియోలిస్ సంస్థ నిరక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఇటు అమీర్ పేట్ మెట్రోస్టేషన్ లో కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన చేపట్టారు. హైద్రాబాద్ మెట్రో ప్రాజెక్ట్ లో పని చేస్తున్న 300 మంది కాంట్రాక్టు ఉద్యోగులు తమకు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. మెట్రోస్టేషన్స్ లో టికెటింగ్, మెయింటెనెన్స్ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు 5 ఏళ్లుగా జీతాలు పెంచడం లేదంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలని జీతాలతో బతుకు కష్టంగా మారిందని అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల విషయంలోనూ తమకు చాలా సమస్యలు ఉన్నాయని ఆరోపించారు. ఒకరు ఉద్యోగం చేస్తుంటే మరో రిలీవర్ సరైన సమయానికి రాకపోయినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం భోజనం చేయడానికి కూడా సమయం ఇవ్వడం లేదంటున్నారు. మరోవైపు అమీర్ పేట, మియాపూర్ మెట్రోస్టేషన్లలో ప్రయాణికులు టికెట్ల కోసం పెద్ద సంఖ్యలో బారులు తీరారు. మరోవైపు మెట్రో కాంట్రాక్టు సిబ్బంది ఆందోళనలపై కాంట్రాక్ట్ ఏజెన్సీ సంస్థ కియోలిస్ స్పందించింది. కొంతమంది కాంట్రాక్ట్ ఉద్యోగులు విధులు బహిష్కరించి.. హైదరాబాద్ మెట్రో ట్రైన్ కార్యకలాపాలకు అవాంతరాలు కలిగించారని హెచ్ఎంఆర్ మేనేజ్‌మెంట్ ఆరోపించింది. మెట్రోట్రైన్ ప్రయాణికులకు అసౌకర్యం కలిగించారని పేర్కొంది. సిబ్బందికి తగిన వసతులు, ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపింది. ధర్నా చేస్తున్న ఉద్యోగులతో కాంట్రాక్టు సంస్థ చర్చలు జరపనుంది. మెట్రో ట్రైన్ కార్యకలాపాలు నిర్దేశిత సమయానికే నడుస్తున్నాయని తెలిపింది. మెట్రో టికెటింగ్ సిబ్బందితో కియోలిస్ ఏజెన్సీ ప్రతినిధుల చర్చలు జరుపుతున్నారు. మరోవైపు మెట్రోస్టేషన్ కింద కాంట్రాక్టు ఉద్యోగుల ఆందోళన కొనసాగుతోంది. ప్రస్తుతం అక్కడ పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.



హుస్నాబాద్ క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎ.సి.పి. వాసాల సతీష్ కుమార్, సీ.ఐ. ఎర్రోళ్ల కిరణ్ కుమార్, ఎస్సై శ్రీధర్ కుమార్, సింగల్ విండో డైరెక్టర్ మేక నారాయణ

## కొడిమ్యాల మండల మేరు సంఘ సభ్యులను కలిసిన జగిత్యాల జిల్లా మేరు సంఘ అధ్యక్షుడు, కోశాధికారి, సభ్యులు

**కొడిమ్యాల జనవరి 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మేరు సంఘం నూతన అధ్యక్షుడు గట్ల రమేష్, కోశాధికారి రామగిరి. శ్రీనివాస్ కొడిమ్యాల మండల మండల



మేరు సంఘ సభ్యులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.... జిల్లాలో మేరు కులస్తులకు ప్రభుత్వం అదుకునేలా చూడాలని, అందుకోసం కులస్తులు అందరు ఏకం కావాలని, కలసికట్టుగా ముందుకు రావాలని అన్నారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించడం జరిగింది. కొడిమ్యాల మండల మేరు సంఘం అధ్యక్షుడు దీకొండ గంగాధర్, ప్రధాన కార్యదర్శి రాపర్తి సత్యం, కోశాధికారి రామగిరి లక్ష్మన్, ఉపాధ్యక్షుడు సోమ నర్సయ్య, గౌరవ అధ్యక్షుడు దీకొండ పెద్దగంగాధర్ తదితరులు జగిత్యాల పట్టణ అధ్యక్షుడు మాడిశెట్టి మల్లేశం, ప్రధాన కార్యదర్శి రాపర్తి గణేష్, ఉపాధ్యక్షుడు రాగిల్ల నారాయణ, కోశాధికారి మ్యాతరి మహేశ్, మాజీ ప్రధాన కార్యదర్శి వోదెల గంగాధర్, మాజీ కోశాధికారి గట్ల రాధకిషన్ పలువురు మేరు సంఘం నాయకులు పాల్గొన్నారు.


## ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం జనవరి 03 (ప్రజామంటలు):** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షకొండ లో అంబేద్కర్ యువజన సంఘం వర్షకొండ వారి ఆధ్వర్యంలో, సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... స్త్రీ, పురుషులు కులమతాలకు అతీతంగా విద్యను అభ్యసించడం సహజమైన హక్కుగా ఉంటుందని, అందుకే అందరూ చదవాలి. అందరు





సమానంగా బ్రతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవకారిని సావిత్రిబాయి పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ పొనకంటి చిన్న వెంకట్, ఉప సర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు దొంతుల తుకారాం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తాండ్ర విజయ్, బొబ్బిలి కిషోర్, బీఎస్పీ నాయకులు గుజ్జరి ప్రకాష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





**జనవరి 18న కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం 16,533 ప్రాంతాల్లో నిర్వహించనుంది. 55 లక్షల కళ్లద్దాలు పంపిణీ చేయనున్నారు.**

# 7న హైదరాబాద్‌లో మజ్దూర్ ప్రవాసి దివస్

**'ప్రవాసి భారతీయ దివస్' లో గల్ఫ్ కార్మికుల ప్లీనరీ నిర్వహించాలి**

**గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 88 లక్షల మంది భారతీయులను నిర్లక్ష్యం చేస్తున్నారు**

**జగిత్యాల జనవరి 03 (ప్రజామంటలు):** జనవరి 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో భారత ప్రభుత్వం నిర్వహించనున్న 17వ 'ప్రవాసి భారతీయ దివస్' వేడుకల ఎజెండాలో గల్ఫ్ కార్మికుల సమస్యలకు చోటు దక్కలేదు. ప్రభుత్వం ప్రవాసి దివస్ వేడుకలను సంపన్న ఎన్నారైల జాతరగా నిర్వహిస్తూ.. గరీబు గల్ఫ్ కార్మికుల సమస్యలను చర్చించడానికి అవకాశం ఇవ్వడం లేదని తెలంగాణ గల్ఫ్ కార్మికుల జెఏసి చైర్మన్ గుగ్గిళ్ల రవిగౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను విస్మరించినందున వారి గొంతు వినిపించడానికి గల్ఫ్ జెఏసి పక్షాన హైదరాబాద్ లో జనవరి 7న 'మజ్దూర్ ప్రవాసి దివస్' ను నిర్వహిస్తున్నామని రవిగౌడ్ తెలిపారు. ప్రభుత్వం ఎన్నారైల పెట్టుబడులపై మాత్రమే ప్రేమ చూపుతూ ప్రవాసీల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదు. భారత ప్రభుత్వం గల్ఫ్ దేశాలతో వాణిజ్య ఒప్పందాలపై చూపుతున్న శ్రద్ధ కార్మికుల కష్టాలపై చూపడం లేదు. మానవ వనరులను ఎగుమతి చేస్తూ.. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తూ మనుషులతో ఎగుమతి దిగుమతి వ్యాపారం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రవాసి దివస్ లో నిర్వహిస్తున్న అయిదు ప్లీనరీలలో ఒకదానిలో మాత్రం 'ఎనేబ్లింగ్ గ్లోబల్ మొబిలిటీ ఆఫ్ ఇండియన్ వర్క్ ఫోర్స్ - రోల్ ఆఫ్ ఇండియన్ డయాస్పోరా' (భారతీయ శ్రామిక శక్తి యొక్క ప్రపంచ చలనశీలత కు అవకాశం ఇవ్వడం-భారత ప్రవాసుల పాత్ర) అనే అంశం ఉన్నది. 88 లక్షల మంది భారతీయులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. స్పష్టంగా, ప్రత్యేకంగా గల్ఫ్ కార్మికుల కొరకు ఒక ప్లీనరీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాము. గల్ఫ్ కార్మికులు విదేశీ మారక ద్రవ్యాన్ని అత్యధికంగా ఆర్జించి పెడుతున్నారు. గల్ఫ్ నుంచి తిరిగివచ్చిన వారి పునరావాసం కోసం పథకాలను రూపొందించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతున్నాము. కరోనా మహమ్మారి వలన విదేశాలలో ఉపాధి, జీవనోపాధి కోల్పోయిన భారతీయ వలసదారులు పెద్ద సంఖ్యలో తిరిగి వచ్చారు. స్వదేశానికి తిరిగి వచ్చిన చాలా మంది కార్మికులు వారి జీతం బకాయిలు, ఉద్యోగ ముగింపు ప్రయోజనాలు పొందలేక అనిశ్చిత పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.



భారత ప్రభుత్వం దౌత్యపరంగా కృషి చేసి... యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్ దేశాలను ఒప్పించి హైదరాబాద్ లో కాన్సులేట్ (దౌత్య కార్యాలయాలు) ఏర్పాటు చేయించాలి. 'ప్రవాసి భారతీయ బీమా యోజన' అనే రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమా పాలసీలో సహజ మరణం కూడా కవర్ అయ్యేలా ఇన్సూరెన్స్ లోని నిబంధనలు సవరించాలి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ఖతార్‌లో తమ ప్రాణాలను త్యాగం చేసిన అందరు వలస కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించేలా ఫిఫా, ఖతార్ పై భారత ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలి. ఎన్నారైలు అందరికీ ఆన్ లైన్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు, గల్ఫ్ నుంచి వాపస్ వచ్చిన మరో 30 లక్షల మంది కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు' ఏర్పాటు చేయాలి. రాబోయే బడ్జెట్ సమావేశాలలో చట్టం చేసి 'గల్ఫ్ బోర్డు' ఏర్పాటు చేసి రూ. 500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించాలి. గల్ఫ్ దేశాలలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం గల్ఫ్ జెఏసి. (91 89783 73310) చైర్మన్, గుగ్గిల్ల రవిగౌడ్, చేయాలని కోరారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

**జనగామ జనవరి 03 (ప్రజామంటలు) :**చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 192 వ జయంతి కార్యక్రమం ఐద్వా ఆధ్వర్యంలో ఏసిరెడ్డి నగర్ తోపాటు ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు



వేసి ఘనంగా నిర్వహించారు. ఏసిరెడ్డి నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు బూడిద అంజమ్మ పూలమాల వేశారు. ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పట్టణ అధ్యక్షురాలు కొండ వరలక్ష్మీ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పొన్నాల ఉమా, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, ఉమా మహిళా సంఘం నాయకురాలు వెన్నెల, కొన్నె శాంత, బిట్ల లక్ష్మి, దాసరి సారమ్మ, వేముల మౌనిక, సుంచు ప్రభావతి, తండ సునీత, అన్నపూర్ణ, హేమలత, యాదలక్ష్మి, బొట్ల ఏలేంద్ర, శనగచెర్ల శిరీష, బీరు లావణ్య, విజయ సౌందర్య, భానుప్రియ, సంధ్య, చైతన్య, పసులాది ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**జనగామ అంబేద్కర్ చౌరస్తాలో......**

జనగామ పట్టణంలో బిఆర్ఎస్ మహిళ విభాగం అద్వర్యంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి జ్యోతి రావు పూలే జన్మ దిన వేడుకలు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో మహిళ పట్టణ అధ్యక్షురాలు శ్రీమతి చెంచరపు పల్లవి, స్థానిక కౌన్సిలర్ అనిత వాంకుడోతు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలని, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేరీ, వసంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

**వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో.........**

ఆడపిల్ల చదువు కోసం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి చదువుల తల్లి సావిత్రి భాయి ఫూలే అని పలువురు కొనియాడారు. జనగామ మండలం వెంకిర్యాల ప్రాథమిక





పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం సమాజంలో రుగ్మతలు రూపుమాపేందుకు విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణిగా గొప్ప గొప్ప వ్యక్తులను స్మరించుకోవాల్సింది ఫోటోలు దండలతో కాదు వారు కలిగి ఉన్న ప్రతీ కలను నిజం చేస్తూ వారు సూచించిన విధంగా, నడిచిన విధంగా వారి ఆచరించిన ప్రకటించిన సిద్ధాంతాలను ఆశయాలను ఆచరణ పెట్టాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు ఎన్. లలిత, బి. విద్యారాణి, వి. స్రవంతి, సిహెచ్. జగదాంబ, గ్రామ కార్యదర్శి దివ్య రెడ్డి, కారోబార్ రాం నర్సింహులు, హెల్త్ వర్కర్స్ మౌనిక, భాగ్య, యమునా ,ఆయాలు ఎలేంద్ర, లక్ష్మిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

**మహిళా టీచర్లకు సత్కారం**

**చిన్నారులకు కానుకల పంపిణీ**

**సికింద్రాబాద్ జనవరి 03 (ప్రజామంటలు):** సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను స్కై ఫౌండేషన్ ఆర్గనైజర్స్ మంగళవారం ఐడీహెచ్ కాలనీ లోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై.సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. సావిత్రీ బాయి ఫులే ఆదర్శ జీవితం గురించి వివరంగా తన ప్రసంగంలో పేర్కొన్నారు. సావిత్రీబాయి ఫులే జననం జనవరి 3, 1831 సంవత్సరంలో మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయిగాం అనే చిన్న గ్రామంలో జన్మించారని, చిన్నప్పటినుంచే చదువంటే ఆసక్తి. ఆ కాలంలో చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేసేవాళ్ళు ఆ క్రమంలో తొమ్మిదేళ్ల వయస్సులోనే వివాహం జ్యోతిబా పూలేతో జరిపించారు పెద్దలు. సావిత్రిబాయి పూలే ఆలోచనలకూ, అభిప్రాయాలకు తగ్గట్టు జ్యోతిబా పూలే ఉండడం సహకారం అందించడం కొత్త కొత్త ఆలోచనలకూ, ఆశయాలకు రూపం దిద్దుకోండి. పెళ్లి తర్వాత కూడా ఉన్నతమైన చదువులకు పూర్తీ సహకారం అందడంతో ఉన్నతమైన చదువులు చదివింది. ఆ క్రమంలో ఆడవారికి విద్య అందడం లేదు అనే సత్యాన్ని గ్రహించి చదువు పూర్తయిన తర్వాత 1848లో బాలికల కోసం పూణేలో పాఠశాలను ప్రారంభించి మొదటి ఉపాధ్యాయురాలిగా సార్థకం చేసుకున్నారు. పాఠశాల ప్రారంభంలో తొమ్మిది మంది బాలికలు తమను తాము విద్యార్థులుగా చేర్చుకున్నారు. సమాజంలో చాల మంది వ్యతిరేకించారు ఆడపిల్లలు చదువు ఎందుకు అని.. అందరిని దైర్యంగా ఎదురురుకొని సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షతను ఎత్తి చూపుతూ లోపాలను సరిద్దిదే ప్రయత్నం చేసారు. సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా ఐడిఎచ్ కాలనిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ప్రధానోపాధ్యాయురాలు ఎం.వనిత, టీచర్ జి. వజ్రమణి లను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందించారు. అనంతరం




పిల్లలకు రకరకాల స్నాక్స్ పంపిణీ చేశారు. పాఠశాలలో చిన్నారులకు అనుకోని ఏమైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఉపయోగాడేలా ఎమర్జెన్సీ మెడికల్ కిట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, సభ్యులు పి. కోటేశ్వర్ పాల్గొన్నారు.

## క్లీనో కేర్ ల్యాబ్ ఆధ్వర్యంలో 'ఉచిత రక్త పరీక్షలు'

**రాయికల్ జనవరి 03( ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో క్లీనో కేర్ ల్యాబ్ రాయికల్ వారి అధ్వర్యంలో




ఇటిక్యాల గ్రామపంచాయతీ కార్యాలయం అవరణలో గ్రామ ప్రజలకు మరియు తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు ఉచితముగా నిర్వహించి వారికి రక్త దానం పై అవగాహన సదస్సు నిర్వించారు. నిర్వాహకులు కటకం లవ కుమార్ , పడకంటి హరీష్ మాట్లాడుతూ ప్రస్తుత సమయం లో ఎవరికి ఎప్పుడు ఎవరికీ రక్తం అవసరం పడుతుంది తెలియదు కాబట్టి అందరూ యువత రక్త దానం చేయాలని కోరుతూ ఇందుకు సహకరించిన గ్రామ సర్పంచ్, పెద్దలకు, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం

**ఆమె జీవిత చరిత్రను పాఠ్యంశంగా పెట్టాలి**

**సికింద్రాబాద్ జనవరి 03 (ప్రజామంటలు):** మహిళల చదువు కోసం ఎంతో పోరాటం చేసిన మహోనీయురాలు సావిత్రి బాయి పూలే జీవితం ఆదర్శనీయమని జాతీయ ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు అన్నారు. ఆమె జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటాన్ని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ లో ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే స్కూల్ తెలుగు పాఠ్యంశంలో సావిత్రి బాయి జీవిత చరిత్రను ఒక పాఠంగా పెట్టాలని డిమాండ్ చేశారు.



## మహాదేవపూర్ హాస్పిటల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి

**మహాదేవపూర్ జనవరి 03 (ప్రజామంటలు):** మహాదేవపూర్ మండల కేంద్రంలో సామాజిక హాస్పిటల్ ఆవరణలో ఎంఎస్పి మండల ఇంచార్జ్ కుటీచెర్ల దుర్గయ్య మాదిగ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192 వ



జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా మహాదేవపూర్ ఇంటర్ కాలేజీ ఉపాధ్యాయురాలు శ్వేత మాట్లాడుతూ.... స్త్రీల విద్యాభివృద్ధి, స్త్రీల హక్కుల కోసం నిరంతర కృషి చేస్తూ స్త్రీలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యల పరిష్కారానికి చదువు ఒక్కటే ఆయుధమని ప్రపంచానికి చాటిన మహెూన్నత వ్యక్తి మహిళా శక్తి భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాత సావిత్రిబాయి పూలే అని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సూపర్డెంట్ చంద్రశేఖర్, హాస్పిటల్ హెడ్ నర్స్ బాలామతి, గాదె రమేష్ శ్రీనివాస్, లింగాల సమ్మయ్య, నర్సింగ్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కేజీబీవీ పాఠశాలలో పూలే జయంతి

**జిల్లా బిఎస్పి ఇంచార్జి మద్దెల నారాయణ**

**జగిత్యాల జనవరి 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేజీబీవీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బహుజన్ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా ఇన్చార్జి మద్దెల నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి సందర్భాన్ని



పురస్కరించుకొని మద్దెల నారాయణ ఇంచార్జి మాట్లాడుతూ.... ముఖ్యంగా విద్యార్థులు బాగా చదువుకొని, సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ఎదగాలని భారతదేశ మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కు భారతరత్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఆమెకు గౌరవార్థం భారతరత్న వెంటనే ప్రకటించాలని కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జి గడప చంద్రశేఖర్, అదేవిధంగా టౌన్ ఇన్చార్జి పరకాల విజయ్, మరియు విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయినీలు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయనీయులకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.

# మౌళిక అంశాలపై చర్చ చేయాల్సిందే!

దేశంలో లక్ష్యం లేదు..కేవలం ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పార్టీలు, పాలకులు సాగుతున్నారు. ఇది స్వాతంత్ర్యానంతరం వచ్చిన మార్పులు. సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా లేవనెత్తిన మౌళిక అంశాల పై ఎప్పటినుంచో చర్చ జరుగుతూనే ఉంది. దేశంలో రాజకీయంగా విప్లవం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మేధావుల సైతం గర్జిస్తూనే ఉన్నారు. అనేక అంశాల్లో ప్రజలు లేదా మేధావుల చర్చలకు ప్రాధాన్యం ఇవ్వండ లేదు. ప్రశ్నించే వారిని చట్టం ముందు దోషిగా నిలబెడుతున్నారు. రకరకాల కేసులతో వేధిస్తు న్నారు. అందుకే మూసపద్దతిలో పాలనకు స్వస్తి పలకాలి. ప్రపంచంతో పోటీపడే తత్వం రావాలి. కొత్త ఆవిష్కరణలు రావాలి. యువతకు ఉపాధి, ఉదోయోగాల కల్పనలో అవకాశాలు పెరగాలి. ప్రజల్లో కులమత, వర్గవిభేదాలు సమసిపోవాలి. ఇవన్నీ కూడా ఆచరణ సాధ్యమయ్యేవే. కానీ పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం పెట్టిన పథకాలు తప్ప ప్రజలను ఉద్ధరించేవి కావు. తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు పథకం మంచిదే అయినా దీని దుబారా గురించి కేసీఆర్ మాట్లా డడం లేదు. పెద్ద రైతులకు,పెత్తందార్లకు కూడా ప్రజలు కట్టిన పన్నుల సొమ్మును అప్పనంగా దానం చేస్తున్నారు. దీనికి కెసిఆర్ సమాధానం ఇవ్వాల్సిందే. అలాగే దళితబంధు ఎంతగా దుర్వినియోగం అవుతున్నదో ప్రారంభంలోనే తేలింది. ఉచితంగా పదిలక్షల పందేరంగా కాకుండా దళితులకు ఉపాధి చూపాలి. వారికి విద్యావైద్యరంగాలను చేరువ చేయాలి. ఈ రెండు పథకాల వెనకా ఓట్ల లక్ష్యం ఉంది. దీన్ని కెసిఆర్ కాదనగలరా చెప్పాలి. ఇక రూపాయికి కిలోబియ్యం ఎంతగా దుర్వినియోగం అవుతున్నదో చెప్పాల్సిన పనిలేదు. దీనిపైనా చర్చించాలి. కిలోరూపాయి బియ్యం పథకం కొందరికి ఆదాయవనరుగా మారింది. ఈ బియ్యాన్ని హోటళ్లకు అమ్ముకుంటున్నారు. రూపాయి బియ్యం దుబారాపై చర్చించడం లేదు. కెసిఆర్ అమలు చేస్తున్న దుబారా, ఓట్ల పథకాలపై ముందు చర్చ సాగాలి. వాటి మంచిచెడులపై ప్రజల్లో చర్చ పెట్టాలి. అప్పుడే కెసిఆర్ చెప్పే ప్రతి అంశానికి విలువ పెరుగుతుంది. పంచాయితీ నిధులు పక్కదారి పట్టించారని ఇటీవల పెద్ద ఎత్తున దుమారం చెలరేగుతోంది. కాంగ్రెస్ ఆందోళనలకు దిగింది. 35 వేల కోట్లు పక్కదారి పట్టించాకరి విమర్శిస్తున్నారు. దీనిపైనా సమాధానం ఇవ్వాలి. లేకపోతే అనుమానాలు ఉండనే ఉన్నాయి. ఇకపోతే ఎన్నికలే లక్ష్యంగా పదవి చేపట్టిన నాటినుంచి జగన్ బటన్ నొక్కుడులో బిజీగా ఉన్నారు. ప్రజలను ఆదుకోవడం వేరు..పంచడం వేరు అన్నది జగన్ గుర్తించడంలేదు. అయితే ఇవన్నీ జగన్‌కు తెలియకుండా చేస్తున్నారని మనం అనుకోవడానికి లేదు. ఆయన లక్ష్యం కూడా ఎన్నికలే



కనుక పందేరాలు సాగిస్తున్నారు. ఇప్పుడు ప్రజలు వీటిపై చర్చ చేయాల్సి ఉంది. అలాగే కెసిఆర్ లేవనెత్తిన మౌళిక సమస్యలపైనా చర్చించాలి. దేశంలో ఉన్న వనరులను వినియోగించుకునే క్రమంలో అందుకు అసవరమైనా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఉచిత పథకాలను కేసిఆర్ కూడా పక్కన పెట్టి మాట్లాడాలి. ఉచితవిద్యుత్, దళిత బంధు కేవలం ఎన్నికల స్టంటం తప్ప మరోటి కాదు. రైతులు, దళితుల సంక్షేమం కోసం పెట్టే నిధులు ప్రజలకు భారంగా మారితే అభివృద్ధి కుంటుపడుతుంది. అలా అన్ని కులాల వారు పోటీపడి తమకూ ఇలాంటి పథకాలు కావాలని అంటారు. అందువల్ల కులాలు, మతాల జోలికి పోకుండా కేవలం వ్యక్తుల ఆర్థికస్థితిగతులు, సామాజిక స్థితిగతులు ఆధారంగా అందరికీ న్యాయం జరిగేలా పథక రచన సాగాలి. నిజంగానే దేశంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. సార వంతమైన నేలలు ఉన్నాయి. సిరులు పండించే సత్తా ఉంది. అయినప్పటికీ ప్రజలకు వాటిని అందించ లేని దుస్థితిలో భారత దేశ పాలకులు ఉన్నారు. కావాల్సినంత నీరు, కరెంటు ఉన్నప్పటికీ ఇంకా వాటికి నోచుకోని గ్రామాలు, పట్టణాలు నేటికీ దర్శనమిస్తున్నాయి. ఇంకా ప్రజలు నీరు, కరెంటు కోసం నిరీక్షించాల్సి వస్తోంది. దీనిపై ఎవరో ఒకరు నిలదీయాల్సిన అవసరముంది. అది రాజకీయ నాయకుల సమస్యకాదు. ప్రజల సమస్యగానే చూడాలి. ప్రజలు తమ దేశ వనరులను తమకు పంచాలన్న డిమాండ్‌తో ముందుకు సాగాలి. దేశంలో పాలన ను వ్యక్తుల చుట్టూ కాకుండా వ్యవస్థీకృతం కావాలి. చిన్నచిన్న దేశాలు ఎంతో అభివృద్ధి చెందాయి. వాటిని చూసి మనం నేర్చుకోవాలి. జాతి అభివృద్ధి కోసం పోటీపడే పాలనా వ్యవస్థను రూపొందించుకోవాలి. ఎపి, తెలంగాణలనే తీసుకుంటే ముందుగా అమలు చేస్తున్న పలు పథకాలను సమీక్షించాలి. అందుకు ప్రజలు పెద్ద ఎత్తున చర్చ చేయాలి. ఎన్నికల నాటికి ఓ ఎజెండాను ప్రజలే నిర్దేశించేలా చేయాలి. ఎపిలో మౌళిక వసతుల కల్పన అన్నది పోయింది. కనీసం రోడ్లను వేయడంలేదు. నీటి ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదు. అన్నీ బటన్ నొక్కే కార్యక్రమాలు తప్ప మరోటి కానరావడం లేదు. దీనినే అభివృద్ధి అనుకునే పాలకుల వల్ల ఎపి ఎంతగా నష్టపోయిందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ప్రజల్లో వస్తున్న ఆందోళనలు, సమస్యలపై ముందుగా కెసిఆర్, జగగన్‌లు చర్చించాలి.

తమ పథకాలు ఎంతమేరకు లబ్ధి చేకూరుతు న్నాయో ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. బిఆర్ఎస్‌తో ముందడుగు వేసేముందు కెసిఆర్ విమర్శలనే ఎక్కువగా స్వాగతించాలి. తెలంగాణ క్షేత్రంగా రాజకీయ లక్ష్యాలతో పాటు అభివృద్ధి నమూనాను రూపొందించి అమలు చేయాలి. తాను కోరుకున్న విధానాలు బ్రహ్మాండంగా ఉన్నాయని చెప్పుకోవడం కాదు..వాటిపై చర్చించాలి. మంచీచెడులను ఆహ్వానించాలి. ప్రజల్లో చర్చల ద్వారా వారి ఆలోచనలను స్వీకరించాలి. అప్పుడే సమగ్రమైన సమాచారం రాగలదు. అప్పుడే కెసిఆర్‌కు ఫీడ్ బ్యాక్ రాగలదు. అది ఎంతో విలువైనదిగా గుర్తించాలి. పాలకులు ఈ తరహా ఆలోచనలు చేయాలి. అప్పుడే దేశంలో గుణాత్మక మార్పులకు అవకాశం రాగలదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## పిల్ల కొంగల సాయం

ఒక మడుగులోని చేపలను తినడానికి ఒక కొంగ తన పిల్లలతో వచ్చింది .ఆ కొంగలను చూసిన ఒక పెద్ద చేప అన్ని చేపలను దాక్కోనమని హెచ్చరించింది. అప్పుడే ఒక చిన్న చేప కొద్దిగా తొంగి చూసి 'అమ్మో కొంగ' అంటూ భయపడి నీటి అడుగు భాగానికి వెళ్ళిపోయింది.

అది విన్న ఒక గర్వం గల చేప పిల్ల" ఆ.....అంత భయం దేనికి?



నేను నీటి పైకి పోతాను .ఈ కొంగలు నన్ను ఏం చేస్తాయి లే!"అంటూ నీటి పైభాగానికి వచ్చింది. ఇంతలో ఆ కొంగ ఈ చేప పిల్లను పట్టుకుంది. అప్పుడు ఆ చేప పిల్ల "అయ్యో !పెద్దల మాటను వినకుండా గర్వంతో పైకి వచ్చి ఈ ఆపదలో చిక్కుకున్నానే! మా అమ్మ నేను కనిపించకపోయేసరికి పాపం ఎంత కంగారు పడుతుందో! నా గర్వమే నన్ను ఈ స్థితికి తెచ్చింది. అందుకే గర్వం పనికిరాదంటారు పెద్దలు. నన్ను ఎవరైనా కాపాడితే బాగుండు" అని ఏడవ సాగింది.

ఆ చేప పిల్లను కొంగ తిందామని అనుకున్నంతలో దాని పిల్లలు" అమ్మా! ఈరోజు మన ఇంటి వారందరికీ ఉపవాసం అన్న సంగతి మరిచావా! మనం ఈరోజు మాంసాహారం తినకూడదు. మనం ఈ నీటిని త్రాగి కడుపు నింపుకుందామని ఇక్కడికి వచ్చాము తప్ప చేపలను తినటం కొరకు కాదు "అని అన్నాయి .వాటి మాటలను విన్న కొంగ "అయ్యో !నాకు జ్ఞాపకమే లేదు. ఇప్పుడే దీన్ని వదిలి పెడుతున్నాను "అంటూ ఆ పిల్ల చేపను వదిలిపెట్టింది. 'బ్రతుకు జీవుడా 'అంటూ ఆ పిల్ల చేప నీటిలోకి పరిగెత్తి తన అదృష్టం కొద్దీ మృత్యువు నుంచి బయటపడ్డానని మిగతా చేపలకు చెప్పింది. ఆ చేప తల్లి దానికి ప్రమాదం తప్పినందుకు ఎంతో సంతోషించి ,మరోసారి తనకు చెప్పకుండా కానీ, శత్రువు ఉన్నా కానీ అలా గర్వంతో వెళ్లవద్దని హెచ్చరించింది. అయినా ఆ చేపలన్నీ కొంగల భయంతో నీటిలోనే ఉండిపోయాయి.

ఇది తెలియని ఒక కప్ప పిల్ల కూడా నీటి నుండి బయటకు వచ్చింది. అప్పుడే అక్కడికి వచ్చిన ఒక నల్లకొంగ ఒకటి ఆ కప్ప పిల్లను ముక్కున కరచి పట్టుకుంది .అప్పుడు ఆ పిల్ల కొంగలు " అయ్యో మామయ్యా! మీరు కప్ప పిల్లను పట్టుకున్నారు. ఎవరైనా చేప పిల్లలను పట్టుకుంటారు కానీ కప్ప పిల్లని పట్టుకుని తింటారా ! ఆ చేపలు మీకు దొరకకుంటేనే కదా మీరు కప్పను పట్టుకుని తినేది " అని అన్నాయి. వాటి మాటలు విన్న నల్ల కొంగ వెంటనే ఆ కప్ప పిల్లను వదిలి పెట్టింది .ఆ కప్ప పిల్ల కూడా ఒక బండ క్రిందకు పరిగెత్తింది.

తర్వాత మరో తెల్ల కొంగ అక్కడికి వచ్చి ఒక పిల్ల ఎండ్రకాయని పట్టుకుంది. దానికి ఎండ్రి మింగుడు పడలేదు. అప్పుడు మళ్ళీ ఆ కొంగ పిల్లలు "మామయ్యా! ఛీ....ఛీ.... ఆ ఎండ్రిని తింటారా !దానిపైన చాలా గట్టిగా ఉంటుంది. దాని పైన అంతా డిప్ప. కమ్మని చేపలు ఉండగా ఎండ్రిని తినే ఖర్మ మీకేంటి ?"అని అన్నాయి. వాటి మాటలు విన్న కొంగ ఆ ఎండ్రిని వదిలిపెట్టింది. ఇలా ఆ పిల్ల కొంగలు ఆ మూడింటిని కాపాడాయి .అందుకే పిల్లల మనసులు కల్మషం లేకుండా చాలా దయను కలిగి ఉంటాయి.

– సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి: 9908554535

### రచయితలకు మనవి

"ప్రజా మంటలు " తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రచురించే కథలు, ప్రధానంగా పిల్లల కొరకు ఉద్దేశించబడినవని గమనించగలరు. కథలోని భాష, సంభాషణలు సరళమైన తెలుగులో నీతి వంతమైనవిగా ఉండలాలని కోరుతున్నాం. వాక్యాలు చిన్నవిగా, సంభాషణల రూపంలో ఉంటే మంచిది. అలాగే, ఈ కథలను యూట్యూబ్ లో పెట్టాలని నిర్ణయించాం. త్వరలో యూట్యూబ్ లో పిల్లలకథల కొరకు ఒక ప్రత్యేక చానల్ ను ప్రారంభించనున్నాం. అందుకు అర్హమైన కథలను ఎంచుకొని, తగిన అవసరమైన మార్పులు చేయడం జరుగుతుంది. యూట్యూబ్ లో పెట్టిన విషయం,ఆయా కథా రచయితలకు తెలియజేస్తాం.

ఈ విషయం గమనించి, కథలను అందమైన తెలుగులో సరళంగా, చిన్న చిన్న వాక్యాలతో, సంభాషణలుగా రాసి పంపాల్సిందిగా కోరుతున్నాం. కథల ప్రచురణ కొరకు కనీసం పది, పదిహేను రోజుల సమయం పట్టవచ్చు. చిన్న కథలు, వస్తు ప్రాధాన్యమైన వాటిని తొందరగా ప్రచురించే అవకాశం ఉందని గ్రహించి, సహకరించగలరు.

-సంపాదకులు.

# ప్రవాసి భారతీయ దివస్ సంపన్న ఎన్నారైల జాతర

## వేడుకల ఎజెండాలో 88 లక్షల మంది గల్ఫ్ కార్మికులకు మొండిచేయి

## నిరసనగా 7న హైదరాబాద్‌లో మజ్దూర్ ప్రవాసి దివస్




జనవరి 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో భారత ప్రభుత్వం నిర్వహించనున్న 17వ 'ప్రవాసి భారతీయ దివస్' వేడుకల ఎజెండాలో గల్ఫ్ కార్మికుల సమస్యలకు చోటు దక్కలేదు. కేంద్రం ప్రభుత్వం ఎన్నారైల పెట్టుబడులపై మాత్రమే ప్రేమ చూపుతూ ప్రవాసీల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదు. భారత ప్రభుత్వం గల్ఫ్ దేశాలతో వాణిజ్య ఒప్పందాలపై చూపుతున్న శ్రద్ధ కార్మికుల కష్టాలపై చూపడం లేదు. మానవ వనరులను ఎగుమతి చేస్తూ.. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తూ మనుషులతో ఎగుమతి దిగుమతి వ్యాపారం చేస్తున్నారని గల్ఫ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రవాసి దివస్ లో నిర్వహిస్తున్న అయిదు ప్లీనరీలలో ఒకదానిలో మాత్రం 'ఎనేబ్లింగ్ గ్లోబల్ మొబిలిటీ ఆఫ్ ఇండియన్ వర్క్ ఫోర్స్ – రోల్ ఆఫ్ ఇండియన్ డయాస్పోరా' (భారతీయ శ్రామిక శక్తి యొక్క ప్రపంచ చలనశీలత కు అవకాశం ఇవ్వడం – భారత ప్రవాసుల పాత్ర) అనే అంశం ఉన్నది.

ప్రభుత్వం ప్రవాసి దివస్ వేడుకలను సంపన్న ఎన్నారైల జాతరగా నిర్వహిస్తూ.. గరీబు గల్ఫ్ కార్మికుల సమస్యలను చర్చించడానికి అవకాశం ఇవ్వడం లేదని తెలంగాణ గల్ఫ్ కార్మికుల జెఏసి చైర్మన్ గుగ్గిళ్ల రవిగౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. 88 లక్షల మంది భారతీయులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారని, ప్రత్యేకంగా గల్ఫ్ కార్మికుల కొరకు ఒక ప్లీనరీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను విస్మరించినందున... వారి గొంతు వినిపించడానికి గల్ఫ్ జెఏసి పక్షాన హైదరాబాద్‌లో జనవరి 7న 'మజ్దూర్ ప్రవాసి దివస్'ను నిర్వహిస్తున్నామని రవిగౌడ్ తెలిపారు.

గల్ఫ్ కార్మికులు విదేశీ మారక ద్రవ్యాన్ని అత్యధికంగా ఆర్జించి పెడుతున్నారని, గల్ఫ్ నుంచి తిరిగివచ్చిన వారి పునరావాసం కోసం పథకాలను రూపొందించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు. కరోనా మహమ్మారి వలన విదేశాలలో ఉపాధి, జీవనోపాధి కోల్పోయిన భారతీయ వలసదారులు పెద్ద సంఖ్యలో తిరిగి వచ్చారని, స్వదేశానికి తిరిగి వచ్చిన చాలా మంది కార్మికులు వారి జీతం బకాయిలు, ఉద్యోగ ముగింపు ప్రయోజనాలు పొందలేక అనిశ్చిత పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

భారత ప్రభుత్వం దౌత్యపరంగా కృషి చేసి... యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్ దేశాలను ఒప్పించి హైదరాబాద్ లో కాన్సులేట్ (దౌత్య కార్యాలయాలు) ఏర్పాటు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. 'ప్రవాసి భారతీయ బీమా యోజన' అనే రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమా పాలసీలో సహజ మరణం కూడా కవర్ అయ్యేలా ఇన్సూరెన్స్ లోని నిబంధనలు సవరించాలని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఖతార్‌లో తమ ప్రాణాలను త్యాగం చేసిన అందరు వలస కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించేలా ఫిఫా, ఖతార్‌పై భారత ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు. ఎన్నారైలు అందరికీ ఆన్ లైన్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు.


గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు, గల్ఫ్ నుంచి వాపస్ వచ్చిన మరో 30 లక్షల మంది కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు' ఏర్పాటు చేయాలని, రాబోయే బడ్జెట్ సమావేశాలలో చట్టం చేసి 'గల్ఫ్ బోర్డు' ఏర్పాటు చేసి రూ. 500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించాలని, గల్ఫ్ దేశాలలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చేయాలని గల్ఫ్ జెఏసి చైర్మన్ రవిగౌడ్ కోరారు



-ఆర్కె సంగనభట్ల
9440595494

# పర్యావరణ విధ్వంసంతో వాతావరణ మార్పులు

వాతావరణ మార్పులు ఈ మధ్యకాలంలో విపరీతంగా ఉంటున్నాయి. అతిగా మంచు కురవడం, అతిగా శీతల గాలులు, అతిగా ఎండలు మనం చూస్తున్నాం. పర్యావరణ విధ్వంసంతోనే ఇదంతా జరుగుతోందని అంటున్నారు. దీనిపై ప్యారిస్ చర్చలు అమలు చేసేందుకు ముందుకు రావాల్సి ఉందన్నారు. ఇటీవల తీవ్రమైన శీతాకాలపు తుఫాను గుప్పిట్లో ఉత్తర అమెరికా, కెనడాలు అతలాకుతలం అవుతున్న తీరు ఆందోళనకు మారడం, విద్యుత్తు సరఫరా ఆగిపోవడంతో లాంటి వార్తలు హృదయవిదారక వార్తలు ప్రసారం అయ్యాయి. వాతావరణ పీడనం కనిష్ట స్థాయికి పడిపోవడంతో ఇది 'బాంబ్ సైక్లోన్'గా మారి అమెరికాను వణుకించింది. పుల రాష్ట్రాల్లో హిమపాతం ప్రమాదకరంగా మారిందని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. సాధారణ ఉష్ణోగ్రతలు మైనస్ 57 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయయి. రహదారులను క్లియర్ చేసే




గురిచేస్తున్నాయి. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. ఇదంతా కూడా పర్యా వరణ విధ్వంసం కారణంగా జరిగిన పరిణామంగా గుర్తించాలి. మనదేశంలోనూ కొండలను,గుట్టలను తొలిచేస్తున్నాం. అడవులను నరికివేస్తున్నాం. ఇవన్నీ కూడా మనతరాన్నే కాదు ముందు తరాన్ని దెబ్బ తీస్తాయని గుర్తించడం లేదు. ఇప్పటికే ఉత్తర అమెరికా, కెనడాల్లో ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న మంచు తుపాన్‌లతో జనజీవనం అతలా కుతలం అయ్యింది. ఎపికిచెందిన ముగ్గురు మృత్యువాత కూడా పడ్డారు. అక్కడ మరో 70–80 మంది మరణించి నట్లుగా వార్తలు వచ్చాయి. అడుగుల కొద్ది పేరుకు పోయిన మంచు గుట్టలతో ప్రజలు బయటకు రాలేని దుస్థితి ఏర్పడింది. మృతుల సంఖ్య అంతకంతకు పెరగడంతో వేలాదిగా జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. అడుగు లోతుల్లో కార్లు కూరుకు పోవడం, కార్లలోనే వ్యక్తులు శవాలుగా క్రమంలో మంచు గుట్టల్ని తొలగించే ప్రయత్నాలు చేసినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రావడం లేదు. చలి తీవ్రతకు మరిగే నీరు కూడా క్షణాల్లో గడ్డకట్టి పోయింది.

ఈ వాతావరణ విపత్తుకు కారణాలుగా శిలాజ ఇంధనాల వినియోగం, కర్బన ఉద్గారాలు, భూతాపం, పర్యావరణ కాలుష్యాలు వంటి అంశాలను పేర్కొంటున్నారు. అమెరికాను ముంచెత్తిన ఈ మంచు తుఫాను ఫలితంగా 20 లక్షల గృహాలు, కార్యాలయాలకు విద్యుత్తు సరఫరా ఆగిపోయింది. దీనిని అమెరికా, కెనడా దేశాల చరిత్రలో కనీవినీ ఎరగని వాతావరణ విపత్తుగా అభివర్ణిస్తున్నారు. ఇదంతా కూడా మానవ తప్పిదంగానే చూడాలి. మనం చేస్తున్న ప్రకృతి విధ్వంసం కారణంగా జరుగుతన్న విపరీత పరిణామాలుగా చూడాలి. పర్యావరణ విధ్వంసం మానవ ఉనికిని దెబ్బతీస్తుందని గుర్తించాలి.

# కెసిఆర్ ప్రకటనతో
# విశాఖ ఉక్కు ఉద్యమానికి ఊతం

కేంద్రంలోని మోడీ సర్కార్ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే దానిని మళ్లీ బిఆర్ఎస్ తిరిగి వెనక్కి తీసుకుంటుందని బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కెసిఆర్ చేసిన ప్రకటన విశాఖ ఉక్కు ఉద్యమకారులకు ఊతంలా తోడ్పుడుతందని రాష్ట్ర బిఆర్ఎస్ అధ్యక్షుడిగా నియమితులైన తోట



చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. ఇది ఇక్కడి ప్రజల్లో ముఖ్యంగా విశాఖ ఉక్కు కోసం పోరాటం చేస్తున్న వారికి స్వాంతన చేకూర్చేలా ఉందని అన్నారు. తాము బిఆర్ఎస్‌లో చేరడం ద్వారా ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామన్న ధైర్యం వచ్చిందని మంగళవారం నాడిక్కడ అన్నారు. ఆయన ఆర్ఎన్ఎ ప్రతినిధితో మాట్లాడుతూ.. కెసిఆర్ ఆలోచనలు, భావనలు, పథకాలు ఖచ్చితంగా దేశాన్ని ప్రగతిపథంలో తీసుకుని వెళతాయనడంలో సందేహం లేదన్నారు. అధికారం ఉందన్న అహంకారంతో పోరాడి సాధించుకున్న ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో అప్పనంగా తెగనమ్మేస్తు న్నారని తోట మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నదని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షలను మంటలో కలిపి విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. విశాఖ ఉక్కును ఇప్పుడు విక్రయించినా... దానిని తిరిగి స్వాధీనం చేసుకుని పబ్లిక్ సెక్టార్‌లో పెట్టుకుంటామని కెసిఆర్ స్పష్టం చేశారని తోట అన్నారు. ఇది విశాక ఉక్కు ఉద్యమకారులకు గట్టి భరోసాను ఇచ్చేదిగా ఉందన్నారు. అలాగే లాభాల్లో ఉన్న ఎల్ఐసిని కూడా ఉద్దేశపూర్వకంగానే కేంద్రం నిర్వీర్యం చేస్తోందన్నారు. బిఎస్ఎన్ఎల్‌తో పాటు అనేక కేంద్ర రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసిన మోడీ సర్కార్ నిర్ణయాన్నింటిని బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత పున సమీక్ష చేస్తామన్నారు. భారతదేశాన్ని ఉజ్వలంగా తయారు చేసే విషయంలో ఎపి ప్రజలు కూడా భాగస్వామి కావాలని కెసిఆర్ పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ప్రజలకు మేలు చేసే నిర్ణయాలని తోట అన్నారు. ఇవే అంశాలు ప్రాతిపదికగా తమ పోరాటాలు ఉంటాయని, ఎపిలో పార్టీ విస్తరణకు విశాల ప్రాతిపదికన కృషి చేస్తామని అన్నారు. కలసి వచ్చే వ్యక్తులను కలుపుకుని పోతామని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసిన తరవాత కెసిఆర్ ఏ పనైనా చేయగల సమర్థుడని తెలుసుకున్నామని అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అవగాహన కలిగినటువంటి, అనుభవం ఉన్ననేత కెసిఆర్ అన్నారు. ఈ దేశ భౌగోళిక స్వరూపంతో పాటు, సమస్యలపై అవాగాహన ఉన్న వ్యక్తి కెసిఆర్ అన్నారు. దళిత, గిరిజన సమాజం, నిరుపేదలు ఇలా అందరి గురించి ఎరిగిన వ్యక్తి అన్నారు. మహోజ్వల భారత నిర్మాణమే బీఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు. వనరులు, వసతులు ఉపయోగించుకోవడమే బిఆర్ఎస్ ఎజెండగా ముందుకు సాగుతుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ వెంట నడాలని ఆయన పిలుపునిచ్చారు.

# బాసర సరస్వతిపై అనుచిత వ్యాఖ్యలు

## రెంజర్ల రాజేశ్ వ్యాఖ్యలపై భక్తుల ఆగ్రహం

**నిర్మల్,జనవరి3(ప్రజామంటలు):** బాసర సరస్వతీ దేవిపై రెంజర్ల రాజేష్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో బాసరలో అమ్మవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ క్రమంలోనే ఆలయ అర్చకులతో పాటు పలువురు నిరసనకు దిగారు. బాసరలో బంద్ నిర్వహిస్తున్నారు. రాజేష్‌పై పిడి యాక్ట్ పెట్టాలని రాస్తారోకోకు దిగారు. కలెక్టర్ వచ్చి హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రాజేష్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. బాసర అమ్మవారి ఆలయ అర్చకులు రాజేష్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల అయ్యప్పస్వామిపై బైరి నరేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సమయంలో ఆయన పక్కనే రెంజర్ల రాజేష్ కూడా ఉన్నారు. వివాదం ముదిరిన సందర్భంలో బైరి నరేష్‌కు సోషల్ మీడియా లో మద్దతు తెలిపి వివాదానికి మరింత ఆజ్యం పోశారు. ఈ క్రమంలోనే రాజేష్‌పై చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాములు ఆయన ఇంటి ముందు ఆందోళన చేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో మలుపు

## ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులకు బెయిల్

**న్యూఢిల్లీ,జనవరి3(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కాం రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మద్యం కేసులో నిందితులైన ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులు కుల్దీప్ సింగ్, నరేందర్ సింగ్ కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది సీబీఐ స్పెషల్ కోర్టు. ఇందులో ముత్తా గౌతమ్, అరుణ్ పిళ్ళై, సమీర్‌లకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేయగా.. ఇందులో మొత్తం ఏడుగురి నిందితులపై సీబీఐ ఛార్జ్ షీట్ ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. సీబీఐ ఛార్జ్ షీట్ పై విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులకు బెయిల్ జారీ చేసింది. కేసులో అభిషేక్ బోయిన్ పల్లి, విజయ్ నాయర్ ను అరెస్ట్ చేయగా మిగతా వారిని మాత్రం అరెస్ట్ చేయలేదు. ఈ క్రమంలో ఇవాళ ఉదయం కోర్టు కుల్దీప్ సింగ్, నరేందర్ సింగ్ కు మధ్యంతర బెయిల్ ఇవ్వగా.. ముత్తా గౌతమ్, అరుణ్ పిళ్ళై, సమీర్ లకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా రెగ్యులర్ బెయిల్ కోసం మాత్రం ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలుస్తుంది.

## సునీల్ కనుగోలు కేసులో

# హైకోర్టు కీలక ఉత్తర్వులు

## సైబర్ క్రైమ్ పోలీసుల నోటీసులపై స్టేకు నిరాకరణ

## 8న విచారణకు హాజరు కావాల్సిందేనని వెల్లడి

**హైదరాబాద్,జనవరి3(ప్రజామంటలు):** కాంగ్రెస్ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ సునీల్ కనుగోలుకు హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ వార్ రూం కేసుకు సంబంధించి సైబర్ క్రైం పోలీసులు ఇచ్చిన నోటీసులపై స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ నెల 8న సునీల్ కనుగోలు సైబర్ క్రైం విచారణకు హాజరు కావాల్సిందే నని ఆదేశించింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ వార్ రూం కేసులో సైబర్ క్రైం పోలీసులు సీఆర్పీసీ 41ఏ నోటీసులు ఇవ్వడంపై సునీల్ కనుగోలు హైకోర్టును ఆశ్రయించారు. నోటీసులపై స్టే ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వంతో పాటు నాయకులపై అసత్య ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలపై వార్ రూంలో సోదాలు నిర్వహించిన పోలీసులు దొరికిన ఆధారాల మేరకు కేసు నమోదు చేశారు. అయితే ఆ పోస్టులతో తనకు సంబంధం లేదని సునీల్ కనుగోలు కోర్టుకు విన్నవించారు. ఎఫ్ఐఆర్?లో సునీల్ కనుగోలు పేరు తొలగించాలని ఆయన తరపు న్యాయవాది అభ్యర్థించారు. అయితే ఎఫ్ఐఆర్ లో ఏ1 నిందితుడిగా ఉన్న సునీల్ ను ప్రశ్నించేందుకు అనుమతించేలా ఆదేశించాలని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు.

# జార్ఖండ్‌లో విషాద ఘటన

## ఆమరణదీక్షకు దిగిన జైన సన్యాసి మృతి

**రాంచి,జనవరి3(ప్రజామంటలు):** జార్ఖండ్ ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా ఆమరణదీక్షకు దిగిన జైన సన్యాసి ప్రాణాలు కోల్పోయాడు. జార్ఖండ్‌లోని ప్రముఖ జైన మందిరం సమ్మేద్ శిఖరాన్ని పర్యాటక కేంద్రంగా మారుస్తూ అక్కడి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రెండు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీతో పాటు ముంబై, అహ్మదాబాద్‌లో జైన్ కమ్యూనిటీ ప్రజలు ఆందోళనలు చేపట్టారు. పలు సంఘాలు కూడా వీరి ఆందోళనకు మద్దతుగా నిలిచాయి. జార్ఖండ్‌లోని జైన మందిరం సమ్మేద్ శిఖర్‌ను పర్యాటక ప్రదేశంగా మార్చడాన్ని నిరసిస్తూ ఆమరణదీక్షలో ఉన్న జైన సన్యాసి సుగ్యేసాగర్ మహారాజ్ మంగళవారం తన ప్రాణాలు కోల్పోయారు. జార్ఖండ్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆయన గత 10 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆయన వయసు 72 ఏండ్లు. డిసెంబర్ 25 నుంచి సంగనేరులో సుగ్యేసాగర్ మహారాజ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. మంగళవారం ఉదయం సంగనేర్ సంఘీజీ దేవాలయం నుంచి ఆయన దోల్ యాత్ర చేపట్టారు. ఈ దోల్ యాత్రలో ఆచార్య సునీల్ సాగర్ సహా పెద్ద సంఖ్యలో జైన సంఘం ప్రజలు పాల్గొన్నారు. జైన సన్యాసికి జైపూర్‌లోని సంగనేర్‌లో సమాధి కట్టనున్నారు. జార్ఖండ్ ప్రభుత్వం గిరిడిహ్ జిల్లాలో ఉన్న పరస్నాథ్ కొండను పర్యాటక ప్రదేశంగా ప్రకటించింది. దీనిపై దేశవ్యాప్తంగా జైన మతస్థులు ఆందోళనలు చేస్తున్నారు. పరస్నాథ్ కొండ సమ్మేద్ శిఖర్ అని కూడా ప్రసిద్ధి. ఈ ఆలయానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న జైనులు వస్తుంటారు. ఇదే అత్యంత ఎత్తుపై ఉన్న తీర్థయాత్ర స్థలం. ఇలాంటి పుణ్యక్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడాన్ని ఆల్ ఇండియా జైన్ బ్యాంకర్స్ ఫోరం అధ్యక్షుడు భాగచంద్ర జైన్ తీవ్రంగా ఖండించారు. జైన సన్యాసి మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఇకముందు ఇలాంటివి జరగకుండా ఉండేందుకు వెంటనే ప్రభుత్వం తన ప్రకటనను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# గాలిమాటలు చెప్పడంలో కెసిఆర్ దిట్ట

## రాజకీయం తప్ప మరోటి తెలియదంటూ షర్మిల ట్వీట్

**హైదరాబాద్,జనవరి3(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్‌పై వైఎస్సాఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల ఫైర్ అయ్యారు. గాలి మాటలు చెప్పడం మినహా జనం కోసం ఏం చేయలేదని అన్నారు. రైతులు ఆగమైనా నయాపైసా చేయని కేసీఆర్.. వారి పేరుతో రాజకీయం



చేయడాన్ని తప్పుబడుతూ ట్వీట్ చేశారు. 'అకాల వర్షాలకు గోదారి ఉగ్రరూపం దాల్చితే.. అధికారికంగానే 26వేల కుటుంబాలు ఆగమైతే.. లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగితే.. వేలాది ఇండ్లు వరదల్లో కొట్టుకుపోతే.. గాలి మోటార్ లో వచ్చి గాలి మాటలు చెప్పాడని వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. 'కారులో వచ్చి కారు కూతలు కూశాడు దొర' అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. 'ఇది క్లౌడ్ బరస్ట్ అని.. విదేశీ కుట్ర' అని జనం చెవుల్లో పువ్వులు పెట్టాడని ఆరోపించారు. వరద బాధితులకు 2వేల ఇండ్లు.. గోదావరి కరకట్టకు రూ.వెయ్యి కోట్లు.. ములుగు జిల్లాకు రూ.2.50కోట్లు.. భద్రాచలం జిల్లాకు రూ.2.30కోట్లు.. భూపాలపల్లికి రూ.2కోట్లు.. మహబూబాబాద్ కు రూ.1.5కోట్లు.. అంటూ మాటలతో కోటలు కట్టాడు తప్పితే..ఆరు నెలలైనా ఒక్క రూపాయి ఇవ్వలేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. 'వరదల్లో వేలాది మంది రైతులు ఆగమైనా.. నయా పైసా సాయం చేయని దొర.. కిసాన్ పేరు చెప్పి రాజకీయాలు చేయడానికి సిగ్గుండాలె' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట గెలవనోడు, రచ్చ గెలుస్తాడట... నీ మాటల మూటలు.. హామీల కోటలను జనం మర్చిపోర'న్న షర్మిల... రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# మత్స్యకారుల కోసం గ్రూప్ ఇన్సూరెన్స్

## ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల బీమా

**న్యూఢిల్లీ,జనవరి3(ప్రజామంటలు):** మత్స్యకారుల కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఇన్సూరెన్స్ పథకం తీసుకొచ్చింది. ఈ స్కీం ద్వారా రాష్ట్రంలోని 5,200 మంది మత్స్యకారులు, మహిళా మత్స్య సహకార సంఘాల్లోని 3 లక్షల మందికిపైగా సభ్యులకు మేలు జరగనుంది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లి నీటిలో మునిగి చనిపోయినా, తప్పిపోయినా వారి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా అందనుంది. ఈ డబ్బులు 180 రోజుల్లో బాధిత కుటుంబాలకు అందనున్నాయి. ఈ గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రీమియం డబ్బులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40 శాతం చొప్పున ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించనున్నాయి. ఈ పథకానికి రిజిస్టర్ అయిన మత్స్య సహకార సంఘాలు, మహిళా మత్స సహకార సంఘాల సభ్యులతో పాటు మత్స కార్మికులు, చేపల పెంపకం దారులు, ఫిషింగ్ సంబంధిత అను బంధ పనులకు సంబంధించి ప్రత్యక్షంగా పాల్గొనేవారు అర్హులు. ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగ వైకల్యం కలిగినా రూ. 5 లక్షల కెయిమ్ పొందొచ్చు. శాశ్వత పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ.2.5లక్షలు, హాస్పిటల్ లో చేరితే రూ. 25 వేలు చెల్లించనున్నారు. సముద్రం, రోడ్డు,రైల్వే ప్రాంతాల్లో ప్రమాదం జరిగితే ఈ స్కీమ్ వర్తిస్తుంది. చెరువులు, కుంటలలో, నీటి వనరులలో మునిగిపోవడం, తప్పిపోవడం, విషపూరిత పదార్థాల నిర్వహణ వల్ల ప్రమాదం, ర్ యాక్సిడెంట్ లో ప్రాణాలు పోయినా, అవయవాలు దెబ్బతిన్నా స్కీమ్ వర్తిస్తుంది. మెరుపు, కరెంట్ షాక్ తో పాటు మిషనరీతో పని చేస్తున్నప్పుడు ప్రమాదం జరిగినా, ఎత్తు నుండి పడిపోయి చనిపోయినా, హత్య , అల్లర్లు, పాము, తేలు, కుక్కకాట్ల వల్ల ప్రమాదం జరిగినా... అవయవాలు కోల్పో యినా పథకం వర్తించేలా విధివిధానాలు తయారు చేశారు. ఇన్సూరెన్స్ కోసం మత్స్యకారులు ప్రమాద బీమా ఫారంను నింపి అందులో సభ్యుని వివరాలు, నామిని వివరాలు వ్రాసి డిస్ట్రిక్ ఫిషరీస్ ఆఫీస్‌లో ఇవ్వాల్సి ఉంటుంది. మత్స్యకారులు ఇచ్చిన ఫామ్‌ను ఆఫీసర్లు ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసి స్టేట్ ఆఫీస్‌కు ఫార్వర్డ్ చేస్తారు. ఇన్సూరెన్స్ కలిగిన సభ్యుడికి ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ క్లయిమ్ కోసం వారం రోజుల్లో డిస్ట్రిక్ ఫిష రీస్ ఆఫీస్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. అవసరమైన డాక్యుమెంట్లను 90 రోజుల్లో అందిస్తే నామిని అకౌంట్ లో 180 రోజుల్లో బీమా డబ్బులు జమ అవుతాయి

# ప్రజావాణిలో ఆకలి తీరుస్తున్న అన్నపూర్ణ

## ఉచితంగా భోజనాలతో పేదలకు భరోసా

**కరీంనగర్,జనవరి3(ప్రజామంటలు):** ప్రతి సోమవారం కలెక్టరేట్ వద్ద ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే సామాన్యులకు అందిస్తున్న ఉచిత భోజనం పథకం పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. అర్జీలు ఇచ్చేందుకు వచ్చి ఆకలితో వెళ్లకుండా అన్నపూర్ణ క్యాంటిన్ పథకం ద్వారా ప్రతి సోమవారం 120



నుంచి 150 మంది దాకా ఫ్రీ మిల్స్ ఇస్తున్నారు. దీనివల్ల ఇక్కడికి వచ్చే తమకు ఆకలి బాధ లేకుండా చేశారని పలువురు అన్నారు. దూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు కలెక్టరేట్ కు వచ్చే జనం ఆకలి తీరుతోంది. ఆకలితో ఉన్న వారికి సమ యానికి పెట్టే భోజనం అమృతంతో సమానమంటారు. కరీంనగర్ కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం జరిగే ప్రజావాణికి బాధలు చెప్పుకునేందుకు జనం భారీగా వస్తుంటారు. ఉదయం ఎప్పుడో ఇంటి నుంచి బయలుదేరి వచ్చి.. తమ సమస్యలపై కలెక్టర్ కు, అధికారులకు దరఖాస్తులు ఇచ్చి వెళ్తుంటారు. ప్రజావాణికి వచ్చే వారిలో ఎక్కువమంది నిరుపేదలే ఉంటారు. రైతుల సమస్యలు తీర్చాలని.., పేదలు దళితబంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కావాలని దరఖాస్తులు ఇచ్చి వెళ్తుంటారు. ఇలాంటి వారు బయటి హోటళ్లలోనో, మెస్ లోనో భోజనం చేయడం వారికి తలకు మించిన భారమవుతుంది. దీంతో చాలామంది ఆకలితో వచ్చి.. ఆకలితోనే ఇంటికి వెళ్తుంటారు. ఇది గమనించిన అధికారులు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉచిత భోజనం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ కళాభారతి దగ్గర అన్నపూర్ణ పథకం కింద 5 రూపాయలకిచ్చే భోజనంలో కొంత కలెక్టరేటు ప్రాంగణానికి తెచ్చి.. కొన్ని వారాలుగా ఉచితంగా అందిస్తున్నారు. కరీంనగర్ కలెక్టరేట్ మేయిన్ గేటు దగ్గర ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే జనం కోసం ఉచిత భోజనం అందిస్తారు. ఇందులో అన్నం, సాంబారు, కొంచెం స్వీటు, ఓ కర్రీ ఇస్తుంటారు. దీంతో ప్రజావాణికి వచ్చి ఆకలితో బాధపడే వారికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటోంది.ఆకలితో ఉన్న వారికి సమయానికి భోజనం పెట్టాలన్న ఆలోచన వచ్చిన అధికారులను జనం అభినందిస్తున్నారు. మహిళలు, వృద్ధులు ఎక్కువగా ఈ ఉచిత భోజనంతో తమ ఆకలి తీర్చుకుంటున్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల దాకా ఈ ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. చాలా మంది ఆకలితో వచ్చినవాళ్లు.. ఇక్కడ భోజనం చేసి వెళ్తున్నారు. ప్రతి సోమవారం 120 నుంచి 150 మంది దాకా ఇక్కడ భోజనం చేస్తుంటారని.. వడ్డించే వ్యక్తి చెబుతున్నారు. అయితే భోజనం చేసే దగ్గర బెంచీలు, కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు.. మరికొన్ని వసతులు కల్పిస్తే బాగుంటుందన్నారు స్థానికులు. ప్రజావాణి తరహాలో మిగతా ఆఫీసుల దగ్గర వివిధ గ్రామాల నుంచి వచ్చే వారికి ఉచిత భోజన వసతి ఏర్పాటు చేసి ఆకలి తీర్చాలంటున్నారు జనం. అధికారుల నిర్ణయం కరీంనగర్ లో ప్రశంసలు అందుకుంటోంది.

# మత్స్యశాఖలో ఫేక్ సభ్యత్వం ఉండొద్దు

## మత్స్య సొసైటీల ఏర్పాటు పోస్టర్ ఆవిష్కరించిన తలసాని

**హైదరాబాద్,జనవరి3(ప్రజామంటలు):** గత 8 సంవత్స రాలుగా మత్స్యశాఖ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మారుతున్న టెక్నాలజీని అధికారులు, కాకుండా ఇతర కమ్యూనిటీకి చెందిన వారికి కూడా సభ్యత్వం ఇవ్వాలని ఎవరైనా ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఫేస్ 2లో 404 కొత్త సొసైటీలను ఏర్పాటు



సిబ్బంది అందిపుచ్చుకోవాలని సూచించారు. మాసాబ్ ట్యాంక్ లోని తన కార్యాలయంలో అన్ని జిల్లాల మత్స్యశాఖ అధికారులతో మంత్రి తలసాని శ్రీనివాస్.. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం నూతన మత్స్య సొసైటీల ఏర్పాటుకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ నెల 6వ తేదీ నుండి ఏప్రిల్ 5 వరకు నూతన సభ్యత్వంపై స్పెషల్ డ్రైవ్ ఫేస్ 2 నిర్వహించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సభ్యత్వ నమోదులో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. జిల్లాల్లో మత్స్యకారులు చేస్తామన్నారు. లక్షా 34 వేల 460 కొత్త సభ్యత్వాల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గతంలో సభ్యత్వంలో ఉన్నవారు యాక్టివ్ గా ఉన్నారా..? లేదా అనే డాటా తీయాలన్నారు.

18 సంవత్సరాలు నిండిన మత్స్యకారులు సభ్యులై ఉండాలని చెప్పారు. మెంబర్ షిప్ డ్రైవ్ లో ఎలాంటి డబ్బులు ఇవ్వొద్దని కోరారు. మూడు నెలల్లో లక్షా 35 వేల సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామ న్నారు. అన్ని జిల్లాల్లోనూ ట్రైనింగ్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు.

# ప్రజాసంక్షేమంతో ఆకర్శితులవుతున్నారు

## పార్టీలో చేరిన వారికి కండువా కప్పిన చిరుమర్తి

**నల్లగొండ, జనవరి 3 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ నియో జకవర్గం కేతపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఎనిమి దేండ్లుగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు చురుకుగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వెల్లడించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మారం మీనా రెడ్డి, దుదిపాల సాగర్ రెడ్డి, వంగూరి యేసు, అరుణ్ కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ పట్టణానికి చెందిన లబ్ధిదారులకు నూతన పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులకు ప్రభుత్వం పెన్షన్ అంద జేస్తుందన్నారు. నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రాజకీయాల కతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

# రైతు బజార్ దగ్గర షాపుల కూల్చివేత

## అధికారుల తీరుపై మండిపడ్డ వ్యాపారులు

**భద్రాద్రి కొత్తగూడెం,జనవరి3 (ప్రజామంటలు):** కొత్తగూడెం రైతు బజార్ దగ్గర వ్యాపారుల షాపులను మున్సిపల్ అధికారులు అర్ధరాత్రి కూల్చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా కూరగాయల షాపులు కూలగొట్టారని, తమను రోడ్డున పడేశారని వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల చర్యలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తెల్లవారుజామున వచ్చి కూలగొట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మార్కెట్ కట్టిస్తానని, శంకుస్థాపన చేసిన నెల రోజుల్లోనే మార్కెట్ అందుబాటులో తెస్తానని హామీ ఇచ్చి మరిచిపోయారని వ్యాపారులు మండిపడ్డారు.

## మెస్ తెరవాలంటూ

# ఓయూ విద్యార్థుల ఆందోళన

**హైదరాబాద్,జనవరి3(ప్రజామంటలు):** ఉస్మానియా యూనివర్సిటీలో విద్యా ర్థులు ఆందోళకు దిగారు. తమకు వెంటనే మెస్ సౌకర్యం కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేశారు. విద్యార్థుల ఆందోళనతో రోడ్డు పై కొంతసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. గత రెండు నెలలుగా తమకు మెస్ వసతి కల్పించటం లేదని ఇ-2 హాస్టల్ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వచ్చి తమ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. అకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు.

# ఉత్తరాదిని వణికిస్తున్న చలిపులి

## లక్నోలో 4నుంచి 7వరకు పాఠశాలలకు సెలవులు

**న్యూఢిల్లీ,జనవరి3(ప్రజామంటలు):** ఉత్తరాదిని చలిపులి వణికిస్తోంది. చలి గాలులతో ప్రజలు ఇండ్లకే పరిమిత మవుతున్నారు. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడంతో యూపీ రాజధాని లక్నోలో జనవరి 4 నుంచి 7 వరకూ పాఠశాలలకు సెలవు ప్రకటించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు నాలుగు రోజుల పాటు సెలవలు ప్రకటించామని లక్నో జిల్లా మేజిస్ట్రేట్ సూర్యపాల్ గంగ్వర్ వెల్లడించారు. రానున్న రోజుల్లో చలిగాలులు తీవ్రమవుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపధ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఎమ్జర్గ÷న్సీ సేవల సిబ్బంది మినహా టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ కూడా పాఠశాలలకు రావాల్సిన అవసరం లేదని తెలిపారు. కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల బాలికల పాఠశాలలకూ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని చెప్పారు.

# సరిహద్దుల్లో పాక్ చొరబాటుదారుడి హతం

**న్యూఢిల్లీ,జనవరి3(ప్రజామంటలు):** భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఆ దేశానికి చెందిన ఓ చొరబాటుదారుడు హతమయ్యాడు. మారణాయుధంతో భారత భూభాగంలోకి ప్రవేశించే ప్రయత్నం చేసిన పాక్ చొరబాటుదారుడిని బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) బలగాలు గమనించి కాల్చిపారేశాయి. ఇవాళ ఉదయం 8.30 గంటల సమయంలో పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ సెక్టార్ సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. గురుదాస్‌పూర్ సెక్టార్‌లోని చన్నా ఔట్‌పోస్ట్ దగ్గర గస్తీలో ఉన్న బీఎస్ఎఫ్ జవాన్‌లు అనుమానాస్పద కదలికలను గమనించారు. ఓ సాయుధుడిగా ఫెన్సింగ్ వైపు రావడాన్ని చూశారు. నిషేధిత ప్రాంతంలోకి రావద్దని జవాన్‌లు హెచ్చరిస్తున్నా వినిపించుకోకుండా ఆ సాయుధుడు ముందుకే రావడంతో కాల్చిచంపారు. మృతదేహం దగ్గర ఒక తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ముందుజాగ్రత్తగా పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు.

# యాదాద్రీశుడికి రికార్డుస్థాయి ఆదాయం

## 20 రోజుల్లో రూ.2 కోట్ల పైగా రాబడి

**యాదాద్రి భువనగిరి,జనవరి3(ప్రజామంటలు):** యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం సమకూరింది. గత 20 రోజుల్లో రూ. 2 కోట్ల 12 లక్షల 16 వేల 700లు హుండీ ఆదాయం వచ్చింది. బంగారం 167 గ్రాములు రాగా, వెండి 2 కిలోల 600 గ్రాములు వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. క అమెరికా డాలర్లు 1194, యూఏఈ దిర్హామ్స్ 140, ఆస్ట్రేలియా డాలర్స్ 150, ఇంగ్లండ్ పౌండ్స్ 30, కెనడా డాలర్స్ 45, ఒమాన్ బైసా 10,500, న్యూజిలాండ్ డాలర్స్ 45, సింగపూర్ 74 డాలర్స్, మలేషియా రింగ్గిట్స్ 69, సౌదీ రియల్స్ 27 వచ్చాయి.




# కెసిఆర్‌కు దేవుడి ఆశిస్సులు మెండుగా ఉన్నాయి

## జాతీయ రాజకీయాల్లో కూడా విజయం సాధిస్తారు

## కొండగట్టును దర్శించుకున్న స్పీకర్ పోచారం

**జగిత్యాల,జనవరి3(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దేవుడి ఆశీస్సులు ఉండడం వల్ల దేశంలో కూడా సుపరిపాలన అందించేందుకు శ్రీకారం చుట్టారని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంలో ఆయన విజయం సాధించి తీరుతారని అన్నారు. మంగళవారం స్పీకర్ పోచారం కుటుంబ సభ్యులు, మంత్రి కొప్పుల ఈశ్వర్ కొండగట్టు



ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం అనంతరం ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలనంతరం స్పీకర్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సేవకుడే కాకుండా దైవ సేవకుడు కూడా అని తెలిపారు. యాదాద్రి శ్రీలక్ష్మినరసింహ స్వామి ఆలయాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. మూడు లక్షల టన్నులతో రూ. 1213 కోట్ల ఖర్చుతో యాదాద్రి ఆలయాన్ని పునర్నిర్మించారని కొనియాడారు. కొండగట్టు అభివృద్ధికి వందకోట్లు నిధులు ఇస్తున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఉన్నారు. కొండగట్టు పర్యటనలో భాగంగా కరీంనగర్‌కు వచ్చిన స్పీకర్ దంపతులను మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించి సన్మానించారు.



జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణం వెనుక భద్రపరిచిన ఎన్నికల ఈవీఎం మిషన్లో గోడౌన్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్. జిల్లాలోని 98, 99, 100, మూడు నియోజకవర్గాల ఈఆర్వోలు మధుమోహన్, కృష్ణవేణి, రాధిక, ఎన్నికల పర్యవేక్షకులు పి. శ్రీనివాస్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు



జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్నను దర్శించుకున్న తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉప అధ్యక్షులు వినోద్ కుమార్. పాల్గొన్న ఎమ్మెల్యేలు డా. సంజయ్ కుమార్, సుంకె రవిశంకర్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత సురేష్, కలెక్టర్ జి.రవి, ఆర్డీఓ మాధురి, మరియు జిల్లా ప్రజాప్రతినిధులు

## ప్రణీధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# 21 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు


**చిగురుమామిడి జనవరి 03 (ప్రజామంటలు):** ప్రణీధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 23న నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో భాగంగా నవాబుపేట గ్రామంలో కళ్ళకు సంబంధించిన సమస్యల పట్ల 21 మందిని గుర్తించి వారికి



ఆపరేషన్ నిర్వహించాలని డాక్టర్ గారి సూచన మేరకు గత ఐదు రోజులు క్రితం గ్రామంలో ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరిగింది మళ్లీ రెండో విడతలో మిగతా వారికి ఉచిత ఆపరేషన్లు చేయబడును .కుంభం రాజయ్య బేడీ రాజిరెడ్డి మట్టెల లచ్చవ్వ శ్యాంకుర్ ఎల్. రెడ్డి గార్లకు ఉచిత ఆపరేషన్లు చేయించుకున్నారు. వారికి ఈరోజు ప్రణీధి ఫౌండేషన్ ఆర్గనైజర్ పిల్లి తిరుపతి సభ్యులు గుల్ల బాలయ్య, దావ శ్రీనివాస్, ఠాగూర్ జితేందర్ సింగ్, గుల్ల మల్లేశం, కుంభం తిరుపతి,బోయిని విజయ్ కుమార్, కొక్కిస శ్రీనివాస్, బోయిని వంశీకృష్ణ, కొక్కిస రాజు, ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్, బోయిని ప్రశాంత్, తదితరులు కలిసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది.


## వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 15 వేలు
# చెక్కును అందించిన టాడి కార్పొరేషన్

**జనగామ జనవరి 03 (ప్రజామంటలు):** జిల్లా లోని రఘునాథ్ పల్లి మండలం చెందిన గైని పరమేష్, కల్లు గీత కార్మికుడు ఇటీవల తాటి చెట్టు పై నుండి పడితే





చెయ్యి విరుగగా గాయపడిన బాధితునికి వైద్య ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయల చెక్కును టాడి కార్పొరేషన్ మంజూరు చేశారు. జనగామ జిల్లా బీ.సీ వెల్ఫేర్ అభివృద్ధి అధికారి రవీందర్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, కెజికెఎస్ జిల్లా కమిటీ సభ్యులు గైని శ్రీనివాస్, బుర్ర ఆంజనేయులు, గౌడ్ తల్లి తండ్రికి చెక్కును అందజేశారు.



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎబివి జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

# ఆబాద్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### జిల్లా గవర్నర్ కన్నా

**జనగామ జనవరి 3 (ప్రజామంటలు):** సమాజ సేవలో మూడు దశాబ్దాలు నిండిన లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సేవలు అభినందనీయమని 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. జిల్లా గవర్నర్ అధికార పర్యటనతో పాటు క్లబ్ అధ్యక్షుడు బచ్చు రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన 31 వ చార్టర్ నైట్ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీభాష్యం రఘు స్వాగతం పలుకగా కార్యదర్శి గట్టు రాధాకృష్ణ నివేదిక సమర్పించారు. చార్టర్ సభ్యులు, పూర్వ అధ్యక్షులను సన్మానించిన అనంతరం లయన్స్ గవర్నర్ కన్నా మాట్లాడుతూ ఆబాద్ క్లబ్ సేవా కార్యక్రమాలతో పాటు లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థకు విరాళాలు ఇవ్వడంలోను ఆదర్శంగా ఉన్నదన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రగతిని గుర్తు చేస్తూ క్లబ్ ల సారథులు, క్యాబినేట్ సభ్యుల పని తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా లయన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ నేతృత్వంలోని పెద్ది వసంత మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఒక మహిళకు కుట్టుమిషన్, క్లబ్ కోశాధికారి లయన్ రెనుకుంట క్రిష్ణ సౌజన్యంతో రాజేశ్వరి వృద్ధాశ్రమానికి ఆరు మంచాలు వితరణ చేశారు. జిల్లా గవర్నర్ పుట్టిన రోజు సందర్భం పురస్కరించుకొని ఆయనను ఆబాద్ క్లబ్ తో పాటు సభలో పాల్గొన్న అన్ని లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ ముచ్చ రాజిరెడ్డి, వైస్ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర రావు, పూర్వ జిల్లా గవర్నర్ లు డా. డి. లవకుమార్ రెడ్డి, కాసం అంజయ్య, జిల్లా క్యాబినేట్ కార్యదర్శి నాగబండి రవీందర్, కోశాధికారి అల్లాడి ప్రభాకర్ రావు, అడ్మినిస్ట్రేటర్ చంద్రగిరి ప్రసాద్, చీఫ్ కోఆర్డినేటర్ కురెముల యాదగిరి, గవర్నర్ లయజన్ ఆఫీసర్ క్రిష్ణ జీవన్ బజాజ్, రీజియన్ ఛైర్మన్ లు దోర్నాల వేంకటేశ్వర్లు, జి. ప్రమోద్ కుమార్, కే. రాంగోపాల్ రెడ్డి, డి. వెంకటస్వామి, వి. గోపాల రావు, జోన్ ఛైర్మన్ లు కే. రాజశేఖర్ రెడ్డి, ఎం. రాజేశ్వర్ రావు, ముస్త్యాల అరుణ బాలనర్సయ్య, జిల్లా క్యాబినేట్ ముఖ్య నాయకులు శ్రీరాం శ్రీనివాస్, డా. అజిత్






కుమార్, డా. చంద్రశేఖర ఆర్య, ఎన్. సుధాకర్ రెడ్డి, చిర్రా ఉపేందర్ రెడ్డి, ఆకుల మహేశ్ కుమార్, కే. రాజమౌళి డా. ఆర్.డి. చారి తదితరులు ప్రసంగించారు. కాగా ఎల్. సి. ఐ. ఎఫ్. నిధికి వెయ్యి డాలర్ల చొప్పున విరాళం ఇచ్చి ఎం జే ఎఫ్ లు గా గుర్తింపు పొందిన పలువురిని సన్మానించారు, కాగా విరాళాలు పంపుటకు వాగ్దానం ప్రకటించిన వారిలో క్లబ్ పూర్వ అధ్యక్షులు పబ్బా చంద్రశేఖర్, సి. ఉపేందర్ రెడ్డి, పి. లక్ష్మీనరసయ్య, టి. డెన్నిస్ రెడ్డి, గట్టు రాధా క్రిష్ణ, జిదిగం వీరేశం, డా. పి. నాగేశ్వర్ రావు ఘనపూర్ అధ్యక్షుడు డా. కర్నాకర్ రెడ్డి వున్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహిస్తారని సంబంధిత ఛైర్మన్ మార్గం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు సంబదిత బ్రోచర్ ను గవర్నర్ ఆవిష్కరించారు.

## దేశప్రజలను మోసం చేయడానికి
# ముందుకు వస్తున్న కేసీఆర్

**గొల్లపల్లి జనవరి 03 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గొల్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ మీద మండిపడ్డారు. తెలంగాణ వచ్చిన వెంటనే మొదటి ముఖ్యమంత్రిగా దళితున్నే చేస్తానని దళితుల్ని మోసం చేసావని అదేవిధంగా దళితులకు మూడెకరాల భూమిని ఇస్తానని ప్రతిక్షణం దళితులను మభ్యపెడుతూ.... వారిని మోసం చేస్తూనే వస్తున్నారు అని అన్నారు. దళితులు తన వెంట లేరని గ్రహించి వారిని ఎలాగైనా తన వైపు తిప్పుకోవాలని దళిత బందును తీసుకోవచ్చు మరోసారి దళితులను మోసం చేస్తున్నారు అని మండిపడ్డారు. జనాభా ప్రాతినిథ్యం విధంగా 16% జనాభా కలిగిన దళితులకు మూడు మంత్రి పదవులు ఇవ్వవలసి ఉండగా కేవలం ఒక్కటి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం జరిగింది. దళితులలో ఉన్నటువంటి సామాజిక వర్గాలు అన్నిటిని వదిలిపెట్టి ఒక సామాజిక వర్గానికి ఇవ్వడం వెనుక ఉన్న రహస్యం ఏమిటి అని వండిపడ్డారు. అంటే మీ ఉద్దేశం దళితుల్లో ఉన్న వేరే మాదిగ మరియు ఉప కులాలలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు మంత్రి పదవి ఎందుకు ఎవ్వలేదను అని ప్రశ్నించారు. అదేవిధంగా తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తానని తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ మళ్ళీ భారత రాష్ట్ర సమితి పేరుతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఉచిత విద్యుత్ ఇస్తానని దేశ ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కరెంటు కోతల వలన చాలామంది రైతులు ఇబ్బందికి లోనవుతున్నారు ఆ విషయం మీకు కనిపించడం లేదా అని అన్నారు. మరియు ఎన్టిపిసి ద్వారా ఐదు రూపాయలకే లభ్యమయ్య కరెంటును కేవలం కమిషన్ల



కోసమే కక్కుర్తి పడి జెన్కో కంపెనీ ద్వారా ఒప్పందం చేసుకొని ప్రైవేటీకరణ ద్వారా 12 రూపాయలకు కొనుగోలు చేస్తున్నవు కెసిఆర్ అని మండిపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి సర్పంచులు రేవెల్ల సత్యనారాయణ గౌడ్ చిర్రా గంగాధర్ పురంశెట్టి పద్మా వెంకటేష్, సరసాని రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 191వ జయంతి

### జ్ఞాన దినోత్సవం వేడుకలు

**ఎల్కతుర్తి జనవరి 03 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రీజినల్ అధికారి ఆర్ సి సి మేడం, విద్యా రాణి పాల్గొనగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి సమక్షంలో ప్రగతిశీల తల్లితండ్రుల సంఘము ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పలువురు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ సృష్టి కర్తలు కారల్ మార్క్స్, మహాత్మా జోతిబా పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, దక్షిణ భారత సామాజిక విప్లవ నిర్మాత పెరియార్ లు మానవ చరిత్ర ఉన్నంత కాలం వారి భావజాలం ఈ నేలపై నిక్షిప్తమై ఉంటుందన్నారు. అసమానతల దాష్టీక వ్యవస్థ నిర్మూలన అనంతరం ఏర్పడే ఉన్నతమైన సమతా మమతల మానవ ప్రపంచంలో సైతం వారు సైద్ధాంతికంగా జీవించే ఉంటారని. భారతీయ మొదటి మహిళా విద్య వేత్త చదువుల తల్లి సావిత్రి భాయి పూలే వచ్చే వరకు భారతీయ సమాజంలో మహిళలకు మనుధర్మ శాస్త్రం చదువును నిషేధించి కేవలం పిల్లలను కనే యంత్రాలుగా , వంటింటి బానిసలుగా ఉన్న కాలంలో మనుధర్మ శాస్త్రాన్ని ధిక్కరించి మహిళలకు చదువు నేర్పి, మహిళా హక్కుల కోసం నిలబడే వీరవనితలను తీర్చి దిద్దిన ధీరవనిత సావిత్రి భాయి పూలే. అణగారిన వర్గాల సేవకు పిల్లలు పుడితే లక్ష్య సాధనకు ఇబ్బందులు ఎదురవుతాయని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని కోట్లాది మంది భారతీయులే



తన కుటుంబ సభ్యులుగా భావించిన మాతృమూర్తి సావిత్రి భాయి పూలే. స్త్రీలకు విద్య హక్కు కోసం, సతీసహగమనపు దుర్మార్గమైన చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఉద్యమ సేనాని. స్త్రీలను సమీకరించి చదువు నేర్పి, స్త్రీ స్వయం ఆత్మగౌరవంతో నిలబడే జ్ఞానాన్ని అందించిన జ్ఞాన జ్యోతి సావిత్రి భాయి పూలే. నేడు దేశంలోనీ ప్రతి మహిళ స్వేచ్ఛగా చదువుకుంటుంది అంటే ఆ మహాతల్లి త్యాగ ఫలితమేనని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు అంబాల మహేష్ అధ్యక్షులు గురుకుల పాఠశాల పేరెంట్స్, కంచి ప్రధాన కార్యదర్శి గొర్రె కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల సన్మానం

**మహాదేవపూర్ జనవరి 03 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా డిటిఎఫ్ మహాదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో 40 మంది మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. సమాజంలో విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో భారత దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే సేవ చేసిందని, ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళ దినోత్సవంగా జరుపుకుంటామని వక్తలు కొనియాడారు. ఈరోజు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న మహిళలను డిటిఎఫ్ పక్షాన సన్మానించడం జరిగిందని మడక మధు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# సేవామూర్తులకు సంస్కృతి శిఖర పురస్కారాలు

**హైదరాబాద్ జనవరి 03 (ప్రజామంటలు):** మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా మూర్తులకు సంస్కృతి శిఖర పురస్కారాలు అందజేశారు. శతాబ్ది యుగపురుషులు నందమూరి తారక రామారావు, ఘంటసాల శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని చిక్కడపల్లి హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గాన సభలో వివిధ







రంగాల్లో సేవలందించిన సేవామూర్తులకు సంస్కృతి శిఖర పురస్కారాలు అందజేశారు. కార్యక్రమ ముఖ్యఅతిథిగా బుర్ర వెంకటేశం ప్రిన్సిపల్ సెక్రటరీ బీసీ వెల్ఫేర్ తెలంగాణ,విశిష్ట అతిథిగా దైవజ్ఞ శర్మ విచ్చేసి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 2019 సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించిన యాగం సందర్భంగా స్వర్ణ కంకణ గ్రహీత సిరిసిల్ల రామ శర్మ శైలజలకు,ప్రసాద శర్మ సిద్ధాంతి తోపాటు పలువురు సేవామూర్తులకు సంస్కృతి శిఖర సేవా పురస్కార ములు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మోహన్ గాంధీ తో పాటు డాక్టర్ శ్రీనాథ్ జోషి అరుణ, ఎలమంచిలి రామకృష్ణ, రాజనాల వెంకటేశ్వర శర్మ, సుమలత సుధాకర్ శర్మ, భాస్కరభట్ల రామ శర్మ,పలువురు సేవా పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు
# నీట్ పుస్తకాల బహుకరణ

### దాత కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి

**జనగామ జనవరి 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామ పూర్వ విద్యార్థి లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్




మాచర్ల బిక్షపతి నీట్, జాతీయ పోటీ పరీక్షలకు అవసరమైన 20 వేల రూపాయల విలువగల పుస్తకాలను కాలేజీ లైబ్రరీకి బహుకరిస్తూ, ఇన్చార్జి ప్రిన్సిపాల్ అఫ్జల్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ బిక్షపతి సేవా దృక్పథాన్ని ఎంతగానో కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని డాక్టర్ బిక్షపతికి కృతజ్ఞతలు తెలిపారు.



నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యను, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ లను మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, హాస్టల్ వార్డెన్లు. పాల్గొన్నఎస్సీ వెల్ఫేర్ అధికారి కొర్నియేల్, బీసీ వెల్ఫేర్ అధికారి బి. రవీందర్.

## ఎమ్మెల్యే ఈటలను కలిసిన
# ముదిరాజ్ నాయకులు

**సికింద్రాబాద్ జనవరి 03 (ప్రజామంటలు):** హుజురాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను ఆలిండియా కోలీ (ముదిరాజ్) సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,



బీజేపీ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరాజు లు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పుష్పగుచ్ఛం అందచేసి 2023 న్యూ ఇయర్ విషెస్ చెప్పారు. కొత్త ఏడాది లో రానున్న ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని వారు ఆకాంక్షించారు.

### విద్యార్థులకు

# నాణ్యమైన విద్యను అందించండి

**టి.పి.టీ.ఎఫ్. డైరీ ఆవిష్కరణలో అడిషనల్ కలెక్టర్**

**జగిత్యాల జనవరి 03 (ప్రజామంటలు):** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత గురువులపై ఉందని అడిషనల్ కలెక్టర్ మంద మకరంద అన్నారు. మంగళవారం టి.పి.టీ.ఎఫ్. ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని అడిషనల్ కలెక్టర్ మకరంద తన



కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మకరంద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. అందుకు టి.ఎల్.ఎం. మెతడును, బోధన సామగ్రిని వినియోగించి సులభంగా అర్థమయ్యేలా భోధించాలన్నారు. మన ఊరు మనబడి ఒక మంచి కార్యక్రమమని పనుల పురోగతిపై ఉపాధ్యాయుల ఆరాతీశారు. అనంతరం డిఈఓ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా టి.పి.టీ.ఎఫ్. క్యాలెండర్ 2023 అవిష్కరిపజేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు సూద రాజేందర్ జగిత్యాల జిల్లా టీపీటీఎఫ్ అధ్యక్షులు బోగ రమేష్,ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.వి. సత్య ప్రకాష్, ఎడ్ల గోవర్ధన్, సంజీవరాణి జిల్లా కార్యదర్శులు రాచమల్ల మహేష్ , ఎ. లక్ష్మీ నర్సయ్య, వి. సుధాకర్, వివిధ మండలాల బాధ్యులు గండి రాజయ్య, చిర్నేని రాజిరెడ్డి, చింత మోహన్ ప్రసాద్, జొన్నల విజయ్ కుమార్, ఐల రఘుపతి, ఎండి ఫక్రుద్దీన్, కడారి ప్రకాష్, గాలిపెల్లి చంద్రమౌళి, కొత్త రాంకుమార్, మిట్టపల్లి రాజశేఖర్, సంతోష్ కుమార్, సలాముద్దీన్, అశోక్, ఆర్మూర్ భీమరాజు, చిలువేరి కృష్ణరాజన్, మారుతి, పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిర్లామందిరం... ఆకాశ సౌందర్యం...

**సికింద్రాబాద్ జనవరి 03 (ప్రజామంటలు):** వైకుంఠ ఏకాదశి బిర్లా మందిర్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాయంత్రం వేళ బిర్లామందిర్ పై భాగం నుంచి ఆకాశం నుంచి ఇలా అందంగా కనిపించిన



దృశ్యం చూపురులను ఆకర్శించింది. ప్రవళిక అనే ఇంటర్మీడియట్ స్టూడెంట్ తన ఫోన్ కెమెరాలో ఇలా బంధించింది...

### కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతిని సన్మానించిన

# కవులు, కళాకారుల ఐక్యవేదిక

**జనగామ జనవరి 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బమ్మెర పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతిని జనగామలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇటీవల విడుదలైన జనగామ



జిల్లా దివంగత కవుల క్యాలెండర్ కి సంపూర్ణ సహకారాన్ని అందించినందుకు గాను ఐక్యవేదిక ఈ సన్మానాన్ని నిర్వహించింది. కవులు, కళాకారులను ప్రోత్సహించడంలో భిక్షపతి చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు. కళాసాహితి రంగాలు వికసించడానికి మరింతగా ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ, కో కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, గౌరవ అధ్యక్షులు పొట్టబత్తిని భాస్కర్, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, కవి హృదయం సాహిత్య వేదిక గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, శ్రీ సాయి మూజికల్స్ చిలుమోజు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా

# ప్రారంభించిన జడ్పిటిసి వంగ రవీందర్

**భీమదేవరపల్లి జనవరి 03 (ప్రజామంటలు):** మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను జడ్పిటిసి వంగ రవీందర్ ప్రారంభించారు. మండల



కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి అప్పని వెంకటేశ్వర అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటిలో 20 ఉత్తమ టిఎల్ఎం లను జిల్లా మేళాకు పంపించడం జరిగిందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో షరీఫొద్దీన్, ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసర్ ఎం సునీత రాణి, క్లస్టర్ నోడల్ ఆఫీసర్ కుమారస్వామి, ఝాన్సీరాణి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు

**పాల్గొన్న గెల్లు శ్రీనివాస్ యాదవ్**

**హుజూరాబాద్ జనవరి 03 (ప్రజామంటలు):** స్త్రీలకు విద్యను దూరం చేసిన మను ధర్మం అమలులో ఉన్న అజ్ఞాన కాలంలో అక్షరాలు నిరాకరించబడ్డ దుస్థితిలో జాతి యావత్తూ మూఢనమ్మకాలతో కునారిల్లుతూ అంధకార యుగంలో భారతావనిలో ఒక వేగుచుక్క మెరిసింది. ఆమె భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే . సావిత్రి బాయి 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నయాగావ్ గ్రామంలో లక్ష్మీబాయి, ఖండోజీ నేరసే పాటిల్ దంపతులకు జన్మించింది. ఈమె జయంతి సందర్భంగా హుజురాబాద్ లోని జ్యోతిరావు పూలే చౌరస్తా దగ్గర పూలే జయంతోత్సవ కమిటీ చైర్మన్ కొలిపాక సమ్మయ్య అధ్యక్షతన ఈరోజు సావిత్రిబాయి పూలే 192 వ జయంతి మహోత్సవం ఘనంగా జరిగింది . కార్యక్రమంలో ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ.... అట్టడుగు వర్గాల, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో, మనువాద సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా 18 48లో పూణేలోని అణగారిన వర్గాల బాలికల విద్య కోసం పాఠశాలను ప్రారంభించి స్త్రీలకు విద్యనేర్పేందుకు సిద్దమైంది సావిత్రి బాయి పూలే. స్త్రీలను చైతన్య పరచటం కోసం 1852 లో 'మహిళా మండల్' పేరుతో సంఘాన్ని స్థాపించింది. 1873 లో జోతిబాతో కలిసి 'సత్యశోధక సమాజాన్ని' నెలకొల్పి మూఢనమ్మకాల పై రాజీలేని పోరాటం చేసింది. సొంత పిల్లలను వద్దనుకొని ఒక బ్రాహ్మణ వితంతువు యొక్క పిల్లలను దత్తత తీసుకుని వారిని పెంచింది. ఇంతటి మహనీయురాలిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాజకీయ రంగంలో ఉపయోగ పడే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో పెట్టి వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బాలికోన్నత పాఠశాల హెడ్ మాస్టర్ అశీనా మేడం,



అనురాధ మేడం, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గందే రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, మహిళా అధ్యాపకులను మరియు మహిళా నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొలిపాక శ్రీనివాస్, అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ బొరగాల సారయ్య, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, లక్ష్మణమూర్తి, ఖాలీద్ హుస్సేన్, గంట సంపత్ కుమార్, చందుపట్ల జనార్ధన్, బత్తుల రాజలింగం, ఉప్పు శ్రీనివాస్, కొత్తూరు రమేష్, సొల్లు బాబు, సునీత, కల్లేపల్లి రమాదేవి, వేల్పుల పుష్పలత, సందెల వెంకన్న గాలీబు శ్రీనివాస్, గంట మధుకర్, ఐలయ్య, గడ్డం సమ్మయ్య, తొగరు బిక్షపతి, తొగరు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చదువుల తల్లి

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయం**

**సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి**

**చిగురుమామిడి జనవరి 03 (ప్రజామంటలు):** చిగురుమామిడి దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళ నరేష్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలను బొమ్మనపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం దాసరి ప్రవీణ్ నేత మాట్లాడుతూ స్త్రీల విద్య హక్కుల ప్రదాత, శూద్ర అస్పృశ్యుల విద్యా హక్కు కోసం ఉద్యమించిన మహాసాధ్వి మాతా సావిత్రిబాయి పూలే అని ఆయన కొనియాడారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎన్నో విద్యా సంస్థలను స్థాపించి స్త్రీలకు, శూద్రులకు ఆస్పృతులకు విద్యను అందించిన విద్య ప్రదాయిని మాతా సావిత్రిబాయి పూలే అని దాసరి ప్రవీణ్ నేత అన్నారు. శూద్రులకు ఆస్పత్రులకు స్త్రీలకు విద్య నిరాకరించిన సమయంలో ఎన్నో అవమానాలను భరిస్తూ, ఆమె పై రాళ్లతో దాడి చేసినా, పేడ నీళ్లు పోసి అవమానించినా వాటన్నిటినీ ఎదుర్కొని బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించిన సంఘ సంస్కర్త మాత సావిత్రిబాయి పూలే అని దాసరి ప్రవీణ్ నేత అన్నారు. తన భర్త జ్యోతిరావ్ పూలే సహకారంతో ఆయన ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకుపోతూ సమాజంలో ఉన్నటువంటి అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించిన వీరనారి అని అన్నారు. ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని దాసరి ప్రవీణ్ నేత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళ నరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చట్ల సమయ్య, బిసి





ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడి చంద్రమౌళి, బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడు మామిడి రమేష్, కొంకట రమేష్, హరీష్, కుందేళ్ళ కుమార్, మాచమళ్ళ బుజ్జన్న, మమిడి రమేష్, నన్నే రాకేష్, అశోక్, చట్ల శివ, తల్ల అవినాష్,మిట్టపల్లి ప్రేమ్, భారత్, తరున్, శ్రావన్, అభి, బోరగల్ల శంకర్ ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాన జీవితాల్లో అక్షరజ్యోతి సావిత్రిబాయి

**జగిత్యాల 03 జనవరి (ప్రజామంటలు):** నేడు బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జరిగిన క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే 192 వ జయంతోత్సవాలు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ....అజ్ఞాన జీవితాల్లో అక్షరజ్యోతి సావిత్రిబాయి సనాతన కట్టుబాట్లతో సతమతమౌతూ చదువుకు నోచక అజ్ఞానం, అచేతనం, అనారోగ్యం, అంధవిశ్వాసం, ఆకలిదప్పులు, అసమానతల ఊబిలోపడి ఉక్కిరిబిక్కిరౌతున్న దేశంలోని సర్వ సమస్యలకు, సకల రుగ్మతలకు అవిద్యే "మూల కారణమని భావించి అట్టడుగు వర్గాల ప్రజలకు, స్త్రీలకు విద్యనందించి, వారి చీకటి బతుకుల్లో సమూలమైన మార్పుకై సామాజిక స్పృహతో కూడిన విజ్ఞానవంతమైన సమతా చైతన్యపు అక్షరదీప్తులను" వెలిగించి తొలి ఉపాధ్యాయిని, చదువులతల్లి సావిత్రిబాయి అని కొనియాడారు. కాగా పూలే జయంతినే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం" గా నిర్వహించాలని సమస్త దేశ ప్రజానీకానికి, భారతీయ సమాజం కోరుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.సి. యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, జిల్లా యువజన సంఘం కార్యదర్శి సిరిపురం శ్రావణ్ కుమార్, బి.సి. జాగృతి సంస్థ జిల్లా ఇంచార్జ్ సీపతి రమేష్



(కోమన్న ల్లి సర్పంచ్) మరియు బి.సి. నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్, మేళ్ళ కిరణ్ కుమార్, అంగలి రాజం, దీటి వెంకటేష్, ఎలగొండ రాధాకిషన్ (రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్), నవ్వోతు రాజేందర్, పంజాల గంగాధర్, నేరెళ్ళ మల్లేషం గౌడ్, యం. రాజన్న (చైతన్య డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్), కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేడ్కర్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో వాటర్ ప్లాంట్

# ప్రారంభించిన వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ డిసెంబర్ 03 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణం లోని 19వ వార్డు లోని అంబేడ్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో భీమ్ హ్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో తగరపు నరేష్ ఎన్ఆర్ఐ సౌజన్యం తో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ని వోడీతల సతీష్ కుమార్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు వోడితెల సతీష్ కుమార్ పాల్గొని సొసైటీ సభ్యులను అభినందించారు. ప్రతి ఒక్కరూ సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చేర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, 19వ వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీష్, 1వ వార్డు కౌన్సిలర్ కోంకటి నలినిదేవి,10వ వార్డు కౌన్సిలర్ గోవింద్ రవి,11వ వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు అయిలెని శంకర్ రెడ్డి , అయూబ్ ఫశ మరియు దళిత సంఘాల నాయకులు బత్తుల చంద్ర మౌళి, గడిపే కొమురయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్ పాష, చిట్టి



గోపాల్ రెడ్డి, తగరపు నాగరాజు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఘన నివాళులు అర్పించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. పాల్గొన్న గ్రంథాలయ సెక్రెటరీ సరిత, గ్రంథాలయ సిబ్బది కవిత, శకుంతల, శంకర్, రాజు, స్టూడెంట్ తదితరులు

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

# రాష్ట్ర సభ్యురాలిగా ఎన్నికైన అంబాల స్వరూప

**ఎల్కతుర్తి జనవరి 03 (ప్రజామంటలు):** ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి భూ పోరాట కమిటీ, సభ్యులు ఈ కార్యక్రమంలో స్వరూప మాట్లాడుతూ ఉపాధి హామీ పనిని 100 రోజుల నుండి, 200 రోజుల వరకు, పని దినాలు పెంచాలని రోజు కూలి



600 రూపాయలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల కోసం ప్రతి పేదవారికి 150 గజాల స్థలం ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, మాట్లాడుతూ%%. అలాగే నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ,ప్రజల సమస్యపై కార్మిక హక్కుల పైన నా వంతు కృషి చేస్తానని రాష్ట్ర నాయకులతో బాధ్యత సహితంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సభ్యుడు, గుమ్మడి రాజుల రాములు, లోకిని స్వరూప ,దుంపేటి అరుణ, సిఐటియు మండల కన్వీనర్, రమేష్ చారి, కమిటీ సభ్యులు ముద్రకొల్ల యాదగిరి ,ముద్ర కోళ్ల వెంకటేష్, అంబాల మమత, అల్లి సుమలత, గొల్లె రాధ, జనగాం సరోజ, మేకల కోమల , ఇల్లందుల జమున, మాటూరి ప్రభులత, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**ఎమ్మెల్యేను ఆహ్వానించిన చైర్మన్, ఈవో**

**భీమదేవరపల్లి జనవరి 03 (ప్రజామంటలు):** రానున్న బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఈనెల 10న కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ ను దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమార్ స్వామి




,కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు స్వామివారి పట్టు వస్త్రాలు తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. 2023 బ్రహ్మోత్సవాల సందర్భంగా తేదీ 10.1.2023 రోజున జరగబోవు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవానికి హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితెల సతీష్ కుమార్ తోపాటు, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, జడ్పీ చైర్ పర్సన్ మారేపల్లి సుధీర్ కుమార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ వరంగల్ జోన్ శ్రీకాంత్ రావు, వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రామల సునీత లతోపాటు తదితర ప్రముఖులకు శ్రీ వీరభద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికలను, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, ఈవో కిషన్ రావు, అర్చకులు రాంబాబు, వీరభద్రయ్య సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ సంజీవరావు, రికార్డ్ అసిస్టెంట్ మాడిశెట్టి శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఘోర రోడ్డు ప్రమాదం

**రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో వృద్ధుడు మృతి**

**భీమదేవరపల్లి జనవరి 03 (ప్రజామంటలు):** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ముత్తారం గ్రామంలో చోటుచేసుకుంది. ముత్తారం గ్రామానికి చెందిన ఏనుగు



(మీసాల) మల్లారెడ్డి 70 వ్యవసాయ పనుల నిమిత్తం గ్రామంలో గల సహకార బ్యాంక్ గోదాముకు పిండి బస్తాల కోసం వెళుతుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో మల్లారెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుని కుమారుడు ఏనుగు సురేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తన తండ్రి ఎక్సెల్ టీ ఎస్ 03 ఈ డబ్ల్యూ 2944 నెంబర్ గల బండిపై వాహనంపై పిండి బస్తాలకు వెళ్తుండగా కొత్తకొండ నుండి పల్సర్ వాహనం నెంబర్ టీఎస్ 03ఎఫ్ బి 5146 పై కొత్తకొండ గ్రామానికి చెందిన వ్యక్తి తన తండ్రికి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. పల్సర్ బైక్ వెళ్తున్న కొత్తకొండ గ్రామానికి చెందిన చీరాల రమేష్ అతని భార్య పిల్లలతో హనుమకొండకు వెళుతుండగా ప్రమాదం జరగగా వారికి కూడా తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. సురేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

